జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




మాటలు కలిసిన శుభవేళ...

# లొల్లి పంచాయితీలొద్దు..



- కొట్లాటలొద్దు..కలిసి నడుద్దాం
- త్రీమెన్ కమిటీతో తొలి అడుగు
- వివాదం లేని అంశాలపైనే చర్చ
- మళ్లీ కలిసి మాట్లాడదాం
- ఏపీ సీఎం బాబు-తెలంగాణ సీఎం రేవంత్ భేటీ
- భేటీ మధ్యలోనే వివాదాస్పద అంశాలపై సోషల్‌మీడియాలో ప్రచారం







(మార్తి సుబ్రహ్మణ్యం)

"హైదరాబాద్ ప్రజాభవన్ వేదికగా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు-తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మధ్య జరిగిన భేటీలో తొలి అడుగు పడింది. విభజన సమస్యలతోపాటు, రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం జరిగిన ఈ భేటీలో.. వివాదాలకు తావులేని అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా.. రెండు రాష్ట్రాల మధ్య ఇకపై గొడవలు వద్దని, కలసి కూర్చుని పరిష్కరించుకుందామన్న ప్రతిపాదనకు ఇరువురు ముఖ్యమంత్రులు అంగీకరించారు. చర్చల ద్వారానే ఇరు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించారు."

అందులో భాగంగా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో త్రీమెన్ కమిటీకి బీజం పడింది. అధికారులు-మంత్రులు-సీఎంల స్థాయిలో చర్చించుకోవలసిన అంశాలపై ఇకపై భేటీలు జరగనున్నాయి. రెండు దశలో పరిష్కారం కాని సమస్యలను, ముఖ్యమంత్రుల స్థాయిలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

ఈ సందర్భంగా తీసుకునే నిర్ణయాలు.. రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా మిగతా.. 2లో




## వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను
# శాస్త్రీయంగా నిర్వహించాలి

- గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి
- సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి,మహానాడు: వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చనీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమిచవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు.

గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాలిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ (ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. మిగతా.. 2లో



# 'సారు'కు 'ఆరు' రివర్స్

- అడ్డం తిరుగుతున్న సారు 'ఆరు'
- 'ఆరే'సుకుంటున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- తాజాగా శ్రీధర్‌బాబుతో ఆరుగురు గ్రేటర్ ఎమ్మెల్యేలు
- ఇటీవల ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల జంప్
- అదే దారిలో మరికొందరు ఎమెమల్సీలు
- మండలి చైర్మన్ అవిశ్వాసంలోపే కారు కథ కంచికి?
- ఇక బీఆర్ఎస్ఎల్పీ విలీనమే తరువాయి?
- 'కారు'లో కల్లోలం

3లో..

"తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆరు అచ్చొచ్చిన అంకె. అందుకే ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా అందులో ఆరు కనిపిస్తుంటుంది. ఇదంతా అధికారంలో ఉన్నప్పటి కథ. మరిప్పుడు.. అదే ఆరు సారుకు అడ్డం తిరుగుతోంది. ఆరుగురు చొప్పున ప్రజాప్రతినిధులు 'కారు' దిగి 'చేయి' కలిపేస్తున్న వైచిత్రి."



బాబూ.. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరు

2లో



బీ ట్యాక్స్ ఇస్తలేరని సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారా?

3లో



రెండు రాష్ట్రాల అధికారులతో త్రీమెన్ కమిటీ

3లో




శ్రీవాణి ట్రస్టు వసూలు చేసిన డబ్బు ఏమైంది?

4లో



రజనీ నా భూమి కబ్జా చేశారు

7లో



అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్

5లో



మరి ఆ భూభాగం ఏపీకి ఇచ్చేస్తారా?

5లో



సీబీఐకి అడ్డంగా దొరికిన గుంతకల్లు డీఆర్ఎం

9లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024

## బాబూ.. ఎల్లకాలం
# మీరే అధికారంలో ఉండరు

- అండగా ఉంటానని భరోసా ఇచ్చిన జగన్
- ఇంతవరకు పులివెందులలో ఇలాంటి సంప్రదాయం లేదు
- రాష్ట్రవ్యాప్తంగా ఒక భయానక వాతావరణం క్రియేట్ చేయడానికే ఈ తరహా దాడులు
- మీరు వేసే ఈ చెడు సాంప్రదాయ బీజం రేపు పొద్దున్న మరల మీ కార్యకర్తలకు చుట్టుకుంటుంది
- శిశుపాలుని పాపాలు మాదిరిగా మీ పాపాలు వేగంగా పండుతున్నాయి
- పులివెందులలో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడ్డ వైయస్సార్సీపీ కార్యకర్త అజయ్ ను కడప రిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్

**పులివెందుల, మహానాడు:**

పులివెందులలో పాతికేళ్ల యువకుడు అజయ్ మీద తెలుగుదేశం పార్టీ నేతలు దాడిచేసిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో ఇంతవరకు ఇలాంటి సాంప్రదాయం లేదని ఎన్నికలు అయిపోయిన తర్వాత తమకు ఓటు వేయని వారి పై దాడి చేసి కొట్టే కార్యక్రమం ఎప్పుడూ జరగలేదన్నారు.

కేవలం రాష్ట్ర వ్యాప్తంగా ఒక భయానక వాతావరణం క్రియేట్ చేయడానికే ఈ తరహా దాడులు దగ్గరుండి చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ తరహా దాడులతో ఏం సాధిస్తారని వైయస్.జగన్ అధికార తెలుగుదేశం పార్టీని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు ఈ రకమైన దాడులకు పాల్పడ్డం ద్వారా చెడు సాంప్రదాయానికి బీజం వేస్తున్నారని రేపు పొద్దున్న మరల టీడీపీ కార్యకర్తలకు ఇది చుట్టుకొంటుందని జగన్ హెచ్చరించారు.

ఈ మాదిరిగా భయాందోళనలు క్రియేట్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిపై దాడులకు పాల్పడ్డం ద్వారా, చంద్రబాబు నాయుడు ఒక తెలియని ఆనందం పొందుతున్నారన్నారు. ఈ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక భయాన్ని క్రియేట్ చేయాలనుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్ మోహన్ రెడ్డి, ఇలాంటి దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరని అధికారం మారిన రోజున చంద్రబాబు నాయుడు చేస్తున్న ఈ అన్యాయాలు శిశు పాలుని పాపాలు మాదిరిగా పండే రోజు వస్తుందని హెచ్చరించారు. ఆ రోజున ఇవాళ చేస్తున్న చెడు సాంప్రదాయం తనకే చుట్టుకుంటుందన్నారు.

ఇవాళ అధికార తెలుగుదేశం పార్టీ చేతిలో దెబ్బలు తగిలిన ప్రతి ఒక్కరూ కూడా రేపొద్దున్న ఇదే మరలా అటువైపు



చేసేదానికి, మీ అంతట మీరే బీజం వేస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. నాయకుడుగా ఉన్న మనలాంటి వాళ్లం ఇలాంటివి ప్రోత్సహించాల్సిన పని రాకూడదు, జరగకూడదదని హితవు పలికారు. ఈ తరహా దాడులకు పాల్పడే సాంప్రదాయం సరికాదని వీటిని ఆపమని చంద్ర బాబు నాయుడుని మరొక్కసారి హెచ్చరిస్తున్నానన్నారు.

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంతో సహా, ఏ వ్యవస్థ సరిగ్గా జరగడం లేదని, వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. తెలుగుదేశం పార్టీ చేసిన మోసపూరిత వాగ్ధానాల వలన మాకు రావాల్సిన పదిశాతం ఓట్లు మీకు వచ్చాయన్న జగన్.. ప్రజలు మీ దగ్గర నుంచి మీరిచ్చిన వాగ్ధానాలు అమలు చేయాలని ఆశిస్తున్నారన్న విషయాన్ని అధికార పార్టీకి గుర్తు చేశారు. రైతు భరోసా డబ్బులు అందక అన్నదాతలు, అమ్మఒడి అందక పిల్లల తల్లులు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు.

నెలనెలా అక్కచెల్లెమ్మలకు రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటింటికీ ఉద్యోగం, అది ఇవ్వలేకపోతే రూ.3వేలు నిరుద్యోగభృతి ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేసిన జగన్, వాటి కోసం ఆ పిల్లలందరూ ఎదురు చూస్తున్నారన్నారు.

ఇటువంటి మంచి కార్యక్రమాలు ఏవీ చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా భయాందోళనలు మాత్రమే క్రియేట్ చేసే దుర్బుద్ధిని, చేసే దుశ్చర్యలను ఆపాలన్నారు. శిశుపాలుని పాపాల పండినట్టుగా వేగంగా చంద్రబాబు పాపాలు పండుతున్నాయన్న విషయాన్ని తను మర్చిపోవద్దని హెచ్చరిస్తున్నానన్నారు.

# లొల్లి పంచాయితీలొద్దు...

(మొదటిపేజీ తరువాయి..)

ఉండేలా చూడాలని, ఎవరి సెంటిమెంట్లు గాయపరచకుండా, ఇరు రాష్ట్రాల ప్రజలు సమ్మతించేలా ఉండాలని నిర్ణయించారు. దానికి తగినట్లుగానే.. తొలి సమావేశంలో వివాదాస్పద అంశాలను, ఎవరూ ప్రస్తావనకు తీసుకురాకపోవడం విశేషం. అయితే రెండు రాష్ట్ర ప్రజలకు మహమ్మారిగా మారిన డ్రగ్స్-గంజాయి నియంత్రణపై కలసి సాగాలని నిర్ణయించారు. పెరుగుతున్న సైబర్ నేరాల



నియంత్రణకూ కలసి పనిచేయాలని, ఆ మేరకు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఒక సమన్వయ కమిటీ వేయాలని నిర్ణయించారు.

తొలుత చంద్రబాబునాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, బిసి జనార్ధన్‌రెడ్డికి.. తెలంగాణ సీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ స్వాగతం పలికారు. చంద్రబాబు-రేవంత్ ఇద్దరు పరస్పరం జ్ఞాపికలు అందించుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి.. తెలంగాణ కవి కాళోజీ రాసిన నాగొడవ పుస్తకాన్ని చంద్ర బాబుకు అందించారు. సుహృద్భావ వాతావరణంలో జరిగిన సమావేశం తర్వాత అంతా కలసి డిన్నర్ చేశారు.

చాలా ఏళ్ల తర్వాత తొలిసారి రెండు రాష్ట్రాల సీఎంల భేటీ జరగడంతో, ప్రజాభవన్‌కు మీడియా పోటెత్తింది. సాధారణ ప్రజలు కూడా అక్కడికి చే రటం కనిపించింది. భేటీ తర్వాత బయటకు వచ్చిన భట్టి, శ్రీధర్‌బాబు, పొన్నం, ఏపీ మంత్రులు అనగాని, జనార్ధన్‌రెడ్డి, దుర్గేష్ సమావేశ వివరాలు వెల్లడించారు.

### సోషల్‌మీడియాలో పుకార్ల షికార్లు..

ఇదిలాఉండగా.. సమావేశంలో తమకు ఏడు మండలాలలోని 7 గ్రామాలు తిరిగి ఇచ్చేయాలని రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని, ఆ మేరకు చంద్రబాబునాయుడు ఢిల్లీకి లేఖ రాసేందుకు అంగీకరించారంటూ తెలంగాణ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. హైదరాబాద్ లోని స్థిరాస్తులను ఏపీకి ఇచ్చేది లేదని, కావాలంటే ఢిల్లీలో ఏపీభవన్ మాదిరిగా నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే కొంత భూమి ఇస్తామని రేవంత్ చెప్పినట్లు ప్రచారం జరిగింది.

తమకు రావలసిన 24 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని ఏపీ సీఎం కోరగా, అందుకు రేవంత్ తిరస్కరించినట్లు.. భేటీ మధ్యలోనే సోషల్‌మీడియాలో ప్రచారం జరిగింది. కానీ ఏపీ-తెలంగాణ మంత్రుల ఉమ్మడి విలేకరుల సమావేశంలో, అలాంటి ప్రస్తావనే లేకపోవడం బట్టి.. తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారును ఇరుకున పెట్టేందుకే, ఈ ప్రచారాన్ని విస్తృతం చేసినట్లు స్పష్టమయింది.





ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం సందర్భంగా ప్రజా భవన్ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనంగా స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు...



ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుని వెంకటేశ్వర స్వామి చిత్రపటం బహుకరిస్తూ సన్మానించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను
# శాస్త్రీయంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ ప్రదర్శనను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఎస్.ఎల్. ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్, శాసనమండలి సభ్యులు పి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాసన్ పర్యావరణహితంగా వ్యర్థాల



నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను తెలియ చేశారు. చెట్ల నుంచే రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తర వాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతోందనీ, వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందనీ, ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు.

అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు. వ్యర్థాల నిర్వహణ ద్వారా వచ్చే వర్మీ కాస్ట్ కు మార్కెట్లో డిమాండ్ ఉందని దీనిపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. భూమికి సేంద్రీయ పదార్థాలు, పోషకాలు జోడించడంలో వర్మీ కాస్ట్ పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారన్నారు. రీ సైకిల్ కాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.

### అందరి భాగస్వామ్యంతో వర్క్ షాప్

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్ గా మారుతోందనీ, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.



ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు.

ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్ ప్రతినిధులతోపాటు, వివిధ వర్గాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతి నిధులను భాగస్వాములను చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ విధమైన వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు.

ఉపాధి అవకాశాలు వస్తాయనీ, పర్యావరణానికీ మేలు కలుగుతుందన్నారు.

# ఉచిత ఇసుక నూతన విధానంపై సమీక్ష

- అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు, మహానాడు:**

ఉచిత ఇసుక నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినందున సదరు నిబంధనల మేరకు సోమవారం నుండి ఉచిత ఇసుక సరఫరా పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులకు సూచించారు.

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉచిత ఇసుక నూతన విధి విధానాలపై జిల్లా కలెక్టర్లు , ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ తుషార్ దూడి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , డీఆర్ఓ పెద్ది రోజా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉచితంగా సర ఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు రూపొందించిందని, ఆ మేరకు సోమవారం ఉదయం 6 గంటల నుండి ప్రజలకు అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేసే ఇసుక నాణ్యతగా ఉండేటట్లు చూడాలన్నారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు మాత్రమే ఉంటాయన్నారు. ప్రజల కొరకు మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్‌లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధృవీకరణ పత్రాలను చూపి ఇసుక చేసుకోవచ్చున్నారు.

జిల్లాలో గుండెమెడ, మున్నంగి, కొల్లిపర డిపో, తాళ్లాయపాలెం, లింగాయపాలెం వద్ద అవసరమైనంత ఇసుక అందుబాటులో ఉందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా, భవన నిర్మాణ దారులకు భారం లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఇసుక



నూతన విధానం అమలులోకి వచ్చినందున ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత ఇసుక విధానం పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అలాగే ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. ఇసుక పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి మానిటర్ చేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా రెండు షిఫ్ట్ లలో సిబ్బందికి డ్యూటీలు వేయాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి ఇసుక కమిటీలను ఏర్పాటు చేసి ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద వాహనాలు వెళ్లడానికి రోడ్లు, ఇసుక లోడింగ్ కోసం వచ్చే వాహనాల పార్కింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తున్నందున ఫస్ట్ కం - ఫస్ట్ సర్వ్ పద్ధతి మేరకు వినియోగదారులకు ఇసుక సరఫరా చేపట్టాల్సి ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీఖర్, గనులు, భూగర్భ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగ శేఖర్, డిపిఓ శ్రీదేవి, డిటిసి కరీం , సెబ్ , జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు..




హైదరాబాద్ నల్సార్ విశ్వవిద్యాలయంలో శనివారం అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా వెంకటరమణి నుండి క్యాపిటల్ ఫౌండేషన్ అవార్డు స్వీకరిస్తున్న నాగార్జునా విశ్వ విద్యాలయం కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ అధినేత, డీన్ ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్, చిత్రంలో తెలంగాణ జలవనరుల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024

# బీ ట్యాక్స్ ఇస్తలేరని సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారా?

- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోం
- ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్ మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల మీద లేదు
- తెలంగాణ స్పీకర్ కనబడటం లేదు
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కార్ పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం లేదు
- ఏడు నెలల నుంచి పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు
- గ్రామ పంచాయతీకి నిధులు లేవు
- అవుట్ సోర్సింగ్ గ్రామ కార్యదర్శులకయితే ఆరు నెలల నుంచి వేతనాలు లేవు
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మహానాడు:

విభజన సమస్యల పరిష్కారం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని స్వాగతిస్తున్నామని, అయితే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే మాత్రం ఊరుకునేది లేదని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. విభజన సమస్యల పరిష్కారంకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడితే చూస్తూ ఊరుకోని తెలిపారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్ సభ్యత్వాన్ని రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యం పై ప్రజలకు నమ్మకం పోతుందని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో పిటీషన్ తీసుకోకుండా స్పీకర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ కార్యాలయానికి ఎన్నిసార్లు వెళ్లినా కనపించడం లేదన్నారు. స్పీకర్‌కి రిజిస్టర్ పోస్టులో పంపిస్తే , లెటర్స్ ను మళ్ళీ తిరిగి పంపిస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో ఇప్పటికే హై కోర్టులో కేసు ఉందని, అవసరమైతే సుప్రీం కోర్టును కూడా ఆశ్రయిస్తామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెంది అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్కార్ పెద్దలు, వివిధ ట్యాక్సుల పేరుతో అవినీతికి పాల్పడితే వాస్తవాలతో సహా బయపెట్టామని తెలిపారు. ముఖ్యంగా సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్రానికి నివేదిక ఇచ్చామని, త్వరలోనే విచారణ జరుగుతుందని తెలిపారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కార్... పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు వెనకాడుతోందని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇన్ని రోజులు పంచాయతీల్లో స్పెషలాఫీసర్ల పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తమది ప్రజాపాలన అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రతీకలైన పంచాయతీలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు ఏడాదిన్నర కాలంగా రాష్ట్ర ఆర్థిక సంఘం SFC – నిధులు దాదాపు రూ. 2 వేల కోట్ల విడుదల కావడంలేదన్నారు. పంచాయతీ వ్యవస్థలో ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు ఉంటేనే కేంద్రం నుంచి నిధులు వస్తాయని గుర్తు చేశారు. పాలవర్గాలు లేకపోవడంతో గ్రామపంచాయతీల్లో నిధులు లేక పల్లెలు కూనరిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటి వరకు సర్పంచులు అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగిస్తే...ఆరు నెలల నుంచి ప్రత్యేక అధికారులు అప్పులు చేసి పల్లెల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన అని గొప్పులు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలోనే ఏడు నెలలుగా పంచాయతీలకు నిధుల్లేవు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గత్యంతరం లేక వారు కుటుంబ జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నారని చెప్పారు.దీంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కనీసం చెత్తను ఎత్తేసేందుకు దిక్కులేదని తెలిపారు. కాని కాంగ్రెస్ నేతలు మాత్రం మీడియాలో ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పు కుంటున్నారని విమర్శించారు.

రాష్ట్రంలోని మొత్తం 12,769 గ్రామ పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. కమీషన్ల కోసం గత ప్రభుత్వం సర్పంచ్‌లతో బలవంతంగా ట్రాక్టర్లు కొనుగోలు చేయించిందని, ఇప్పుడు వాటి ఈఎంఐలు కట్టేందుకు కూడా ఎవరు దిక్కులేరన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య దాదాపు రెండు వేల వరకు ఉంటుందని అంచనా. అవుట్ సోర్సింగ్ గ్రామ కార్యదర్శులే కాదు, రెవెన్యూ, విద్యా శాఖ వంటి ఇతర విభాగాల్లో కూడా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యేకించి కంప్యూటర్ ఆపరేటర్లకు కూడా నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదంటున్నారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్ పిటీసీ సభ్యులకు ఆరు నెలల గౌరవ వేతనం పెండింగులో ఉందని వాపోతున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పారని, వర్క్ ఆర్డర్‌తో సర్పంచులు సొంతంగా లక్షల రూపాయలు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేయించారు.. వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులు చేపట్టారు. కానీ, కేసీఆర్ సర్కారు ఆపనులకు సంబంధించిన నిధులు విడుదల చేయలేదు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో పలు సందర్భాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.3 లక్షల నుంచి రూ.కోటి వరకు బకాయి ఉన్నట్లు సర్పంచులు చెబుతున్నారు. ఈ లెక్కన రాష్ట్రం మొత్తమ్మీద రూ.1000 కోట్లకు పైగా బిల్లుల బకాయి ఉన్నట్లు సమాచారం.అసెంబ్లీకి ఎన్నికలు జరిగి బీఆర్ఎస్ సర్కారు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. సర్పంచుల పదవీకాలం ముగిసి ఐదు నెలలైంది.

అయినా మాజీ సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇంకా విడుదల కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది శాతం కమిషన్లు ఇస్తే తప్ప ఆర్థిక శాఖ బిల్లులు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. బహుశా ఈ మాజీ సర్పంచులు పది శాతం కమిషన్లు ఇచ్చుకోలేకపోవడం వల్లే బిల్లులు విడుదల కావడం లేదేమో అనే అనుమానాలున్నాయి. వెయ్యి కోట్లకు పైగా ఉన్న పెండింగు బిల్లులను క్లియర్ చేసేందుకు పది శాతం కమిషన్ అంటే వంద కోట్లు ముడుపులు చెల్లించాలేమో.

సర్కార్ పెద్దలకు ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్ మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల మీద లేదని మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు, మంత్రుల కంపెనీలకు వందల కోట్లు ఇవ్వడానికి నిధులు ఉంటాయి తప్పితే కనీసం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదని దుయ్యబట్టారు. నాలుగు వేలకు పెంచుతామన్న పింఛన్ల సంగతి ఏమోగాని కనీసం ఇప్పుడిస్తున్న 2వేల పింఛన్ కూడా రెండు నెలలు ఆలస్యంగా ఎందుకు ఇస్తున్నారో చెప్పాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం కార్మికులకు కూడా ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నిజంగా కనీస సంక్షేమ కార్యక్రమాలకు కూడా నిధులు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. అలా అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తప్పకపోతే ఆర్థిక పరిస్థితుల మీద ఎమర్జెన్సీ పెట్టాలన్నారు.

నిధులు లేక గ్రామ పంచాయతీలు విలవిలలాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అని చెప్పడం కాదు, పల్లె బాట పట్టాలని మంత్రులకు హితవు పలికారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# గురుకుల హాస్టల్‌లో బీర్లు తాగుతున్న మహిళా ప్రిన్సిపాల్

- హాస్టల్ కేర్ టేకర్‌తో కలిసి అసాంఘిక కార్య కలాపాలకు పాల్ప డుతున్న ప్రిన్సిపాల్ శైలజ
- రోడ్డెక్కిన బాలికలు
- సోషల్‌మీడియాలో వీడియో వైరల్



సూర్యాపేట, మహానాడు:

అది గురుకుల బాలికల హాస్టల్. కాబట్టి హాస్టల్ ప్రిన్సిపాల్, కేర్‌టేకర్ ఒళ్లంతా కళ్లు చేసుకుని బాలికలను కాపలాకాయాలి. హాస్టల్‌కు ఎక్కడా చెడ్డపేరు రాకుండా చూడాల్సిన బాధ్యత వారిది. అంటే.. అక్కడి చేనుకు వారిద్దరూ కంచె లాంటివాళ్లన్నమాట. మరి ఆ కంచె.. చేనును మింగేస్తే?.. సూర్యాపేట బాలికల హాస్టల్‌లో ఇప్పుడు సరిగ్గా అదే జరుగుతోంది. బయటపడిన వీడియో కూడా అదే చెబుతోంది.

సూర్యాపేట – బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్లో రాత్రిళ్లు గదుల్లో ప్రిన్స్ పాల్ శైలజ– కేర్ టేకర్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారని మద్యం కూడా సేవిస్తున్నారని అడిగితే డిగ్రీ విద్యార్థినులు చూడకుండా తమను కొడుతుందని విద్యార్థినులు నిరసన తెలిపిన వైనం సంచలనం సృష్టించింది. విద్యార్థినుల నిరసనతో సూర్యాపేట జిల్లా బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్రిక్తత ఏర్పడింది. ఇప్పుడు ఈ వీడియో, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విద్యార్థినులతో బీర్లు తాగిస్తున్న పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది.




# రెండు రాష్ట్రాల అధికారులతో త్రీమెన్ కమిటీ

- ఒక్క భేటీతోనే సమస్యలు పరిష్కారం కావు
- డ్రగ్స్ నియంత్రణపై కలసి పనిచేస్తాం
- రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సంబంధించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా గత 10 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని అంశాలను త్వరగా చర్చించుకుని ముందుకు పోవాలని నిర్ణయించాం. విభజన చట్టంలోని సమస్యలన్నిటికీ మొదటి సమావేశంలోనే పరిష్కారం దొరుకుతుందని మేము భావించలేదని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి, రెండు రాష్ట్రాల ప్రతినిధులు చర్చించి ఒక నిర్ణయానికి వచ్చాం. సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.చీఫ్ సెక్రటరీ స్థాయి ఉన్నతాధికారులతో కూడిన ఇరు రాష్ట్రాల నుంచి త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేయనున్నాం.

రెండు వారాల్లో ఉన్నత స్థాయి అధికారుల కమిటీ సమావేశమై వారి స్థాయిలో పరిష్కార మార్గాలు చూస్తారు.ఉన్నత స్థాయి అధికారులు పరిష్కారం చూపలేని అంశాలను ఇరు రాష్ట్రాల మంత్రుల కమిటీ కసరత్తు చేస్తుంది. పరిష్కార మార్గాలు కనుగొంటారు. మంత్రుల స్థాయిలో పరిష్కారం కనుగొన్న సమస్యలకు ముఖ్యమంత్రిలు ఆమోదం తెలుపుతారు

ఇరు రాష్ట్రాల మంత్రుల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిష్కార మార్గాలు కనుగొనాలని ప్రాథమికంగా నిర్ణయించాం.వీటితోపాటు రెండు తెలుగు రాష్ట్రాలు ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై కలిసి పనిచేయాలని నిర్ణయించాం.యాంటీ నార్కోటిక్ అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అడిషనల్ డీజీ స్థాయి అధికారితో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తుంది. సైబర్ క్రైమ్ సంబంధించి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ రెండు అంశాల్లో రెండు రాష్ట్రాలు సమన్వ యంతో పని చేయాలని వీటిని నియంత్రించాలని నిర్ణయించాం ఈ మహమ్మారి నుంచి రెండు రాష్ట్రాల ప్రజలను కాపాడుకునేందుకు.. అడిషనల్ డీజీ స్థాయిలో రెండు రాష్ట్రాల్లో కమిటీ ఏర్పాటు చేసుకొని.. సమన్వయంతో పని చేసుకుని వీటిని నియంత్రించా లని నిర్ణయించాం.

> తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆరు అచ్చొచ్చిన అంకె. అందుకే ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా, అందులో ఆరు కనిపిస్తుంటుంది. ఇదంతా అధికారంలో ఉన్నప్పటి కథ. మరిప్పుడు.. అదే ఆరు సారుకు అడ్డం తిరుగుతోంది. ఆరుగురు చొప్పున ప్రజాప్రతినిధులు 'కారు' దిగి 'చేయి' కలిపేస్తున్న వైచిత్రి.

# 'సారు'కు 'ఆరు' రివర్స్

- అడ్డం తిరుగుతున్న సారు 'ఆరు'
- 'ఆరే'సుకుంటున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి
- తాజాగా శ్రీధర్‌బాబుతో ఆరుగురు గ్రేటర్ ఎమ్మెల్యేలు
- ఇటీవల ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల జంప్
- అదే దారిలో మరికొందరు ఎమెమల్సీలు
- మండలి చైర్మన్ అవిశ్వాసంలోపే కారు కథ కంచికి?
- ఇక బీఆర్ఎస్ఎల్పీ విలీనమే తరువాయి?
- 'కారు'లో కల్లోలం

(మార్తి సుబ్రహ్మణ్యం)

చూస్తుంటే.. సారు పార్టీ శాసనసభాపక్షం గంపగుత్తగా కాంగ్రెస్‌లో విలీనమయ్యే గత్తర కనిపిస్తోంది. అంటే.. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ అవిశ్వాసం పెట్టేలోపే, ఆ పార్టీ ఖాళీ అయ్యే ప్రమాదఘంటిక ముందస్తుగా మోగుతోందన్నమాట. అప్పట్లో అధికారంలో ఉన్న కేసీఆర్ ఏ నినాదమైతే ఇచ్చారో.. ఇప్పుడు సేమ్ టు సేమ్ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు దానిని అందుకుని, అమలుచేస్తున్నారు.



నియోజకవర్గ అభివృద్ధి.. నవ తెలంగాణ నిర్మాణం.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నక్కలపాలు చేయవద్దన్న నినాదాన్ని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, తమ పార్టీ అధినేత కేసీఆర్‌కు వినిపించి మరీ కారు దిగేసి, కాంగ్రెస్‌తో చేతులు కలిపేస్తున్నారు. సారు ఫిరాయింపుల సిద్ధాంతాన్ని తూ.చా తప్పకుండా పాటిస్తున్నారు. కొన్ని వేల పుస్తకాలు చదివి కనిపెట్టిన తన ఫిరాయింపుల సిద్ధాంతాన్ని, తన ఎమ్మెల్యేలు చిత్తశుద్ధితో పాటిస్తున్నందుకు సిద్ధాంతకర్తగా ఒకందుకు కేసీఆర్ గర్వపడాలే తప్ప, రోదించడం ఎందుకు?


అప్పుడు టీడీపీ–కాంగ్రెస్–బీఎస్పీ–సీపీఐ నుంచి ఎమ్మెల్యేలు బీఆరెస్‌లో చేరినా.. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి, కాంగ్రెస్‌లో చేరినా ఒకటే నినాదం. అది నియోజకవర్గ అభివృద్ధి. అప్పుడు–ఇప్పుడూ ఒకటే నినాదం! ముసుగు ఒకటే. కాకపోతే పార్టీలే వేరు. ఇది నవ తెలంగాణ రాజకీయాలకు కేసీఆర్ నేర్పిన ఫిరాయింపుల విద్యనే. దానికి ఇప్పుడు వగచి ప్రయోజనం లేదు. కానీ ఇప్పుడు ఆ ఫిరాయింపులపై కేసీఆర్ నుంచి కేటీఆర్ వరకూ రోదన–వేదనలు వినిపిస్తున్నారు.

అది అనైతికం,అప్రజాస్వామ్యమని భూమ్యాకాశాలు ఏకమయ్యేంతగా పెడబొబ్బలు పెడుతున్నారు. కేసీఆర్ అధికారంలో ఉండగా టీడీపీ–కాంగ్రెస్ శాసనసభాపక్షాలను అమాంతం మింగేసి, తన పార్టీలో కలిపేసుకున్న బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రజాస్వామ్యం– ఫిరాయింపుల పర్వం గురించి మాట్లాడమే వింత. తాను చేస్తే సంసారం. ఎదుటివాడు చేస్తే వ్యభిచారమన్నది బీఆర్ఎస్ నయా రాజకీయ సిద్ధాంతం. తన బాధ ప్రపంచం బాధ ఎట్లవుతుంది?

ఇప్పుడు తెలంగాణలో ఫిరాయింపుల పండగ, సెక్రటేరియేట్ లైటింగ్ లెక్క దేదీప్యమానంగా వెలిగిపోతోంది. అందులో కూడా సెంటిమెంటు పండుతోంది మరి. కేసీఆర్‌కు కలిసొచ్చిన, ఆయన బాగా నమ్మే 'ఆరు' అంకె ఇప్పుడు సారుకే అడ్డంగా అడ్డం తిరుగుతోంది. ఆరుగురు ఎమ్మెల్సీలు కూడబలుక్కుని కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యేలదీ అదే దారి. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కారు దిగి, సీఎం రేవంత్‌తో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నారు. ఈ వరద అక్కడితో ఆగిపోలేదు. సీనియర్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో గ్రేటర్ హైదరాబాద్ బీఆరెస్ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, అరికపూడి గాంధీ, వివేక్, లక్ష్మారెడ్డి, మర్రి రాజ శేఖర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు భేటీ అయ్యారు. తామంతా నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే మంత్రిని కలిశామని ముచ్చట్లు చెబుతున్నా.. అసలు ముచ్చట కాంగ్రెస్‌లో చేరడ మేనన్నది బహిరంగ రహస్యం. ఇక్కడ విచిత్రమేమిటంటే.. మంత్రి దుద్దిళ్లను కలిసిన వారిలో, సారు బాగా ఇష్టపడే 'ఆరు'గురు ఎమ్మెల్యేలుండటం! ఇది దేవుడి స్క్రిప్టా? లేక రేవంత్ లెక్కనా?

తన పార్టీ నుంచి ఫిరాయించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టి, మండలిపై తన పట్టు కొనసాగించుకోవాలన్న కేసీఆర్ పట్టుదల నిలిచేలా కనిపించడం లేదు. అసలు ఆలోగానే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకుని, 'కారు' కథను కంచికి చేర్చాలన్నది రేవంత్ లక్ష్యంగా కనిపిస్తోంది. అధికారంలో ఉంటే ఏమేం చేయవచ్చో కేసీఆర్ ఆల్రెడీ చేసి చూపించారు కాబట్టి, రేవంత్ కొత్త స్కూల్లో చేరకుండా.. అదే సిలబస్ ఫాలో అవుతున్నారు. దీన్ని తప్పు పట్టి, దానిపై చర్చించడం..ప్రజాస్వామ్యానికి పాతర వంటి పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం అవివేకం. అది ప్రజాస్వామ్య ప్రియుల ఆరోగ్యానికి మంచిది కాదు. కాకపోతే ఇవన్నీ టీవీల్లో చర్చలకు అక్కరకొస్తాయంతే.





అప్పుడు ఆ విలీనాన్ని కేసీఆర్ అండ్ కో ఎంత గొంతు చించుకుని, గావుకేకలు పెట్టినా తెలంగాణ సమాజం ఆలకించదు. జాలిచూపదు. పైగా 'నువ్వు నేర్పిన విద్యయే నీరజాక్ష' అని, తెలంగాణ జాతిపితకు గుర్తు చేస్తుంది. ఎందుకంటే గతంలో టీడీపీ–కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని చీల్చి, తన పార్టీలో దర్జాగా విలీనం చేసుకున్న కేసీఆర్.. ఇప్పుడు తన పార్టీ విలీనమవుతున్నా నిస్సహాయంగా.. నిర్లిప్తతగా.. నిస్తేజంగా.. నిర్వేదనతో ప్రేక్షకుడిగా వీక్షించడం వినా, చేసేదేమీ లేదు. గతంలో కేసీఆర్ హయాంలో, ఫిరాయింపులపై స్పీకర్లు 'ఎంత వేగంగా' స్పందించారో.. ఇప్పుడూ 'అంతే వేగం'తో స్పందిస్తున్నారు. స్పీకర్లు మారారు తప్ప, వారి పాత్రలు మాత్రం సేమ్ టు సేమ్!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024







# పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తాం..

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్‌గౌడ్
- టీడీపీతోనే తెలుగువారికి గుర్తింపు
- మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య

హైదరాబాద్,మహానాడు:

జాతీయ పార్టీ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనస్వాగతం పలకడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. గతంలో చంద్రబాబు గారు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆయనకు ముఖ్యమంత్రి పదవి కొత్తేమీకాదు.

నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఒక ప్రత్యేకత ఉంది. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకునిగా పని చేశారు. ఏనాడూ కక్షపూరిత రాజకీయాలను చేయలేదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కానీ, పోటీపడిన ఇతర నాయకులను గానీ చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే చూశారు.

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సమిష్టిగా పని చేసి, పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తాం. 2028 ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తాం. తెలుగుదేశం పార్టీ మద్దతు లేనిదే రాబోయే రోజులలో ఏ ప్రభుత్వం అధికారంలోకి రాబోదు.

మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య మాట్లాడుతూ.. తెలుగు ప్రాంతాలను, ప్రజలను అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లిన పార్టీ తెలుగుదేశం పార్టీ. సమాజంలో విప్లవాత్మకమార్పులు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. చంద్రబాబుకి స్వాగత కార్యక్రమంలో రోడ్డుపైన వస్తున్న ప్రజలు, డ్రైవర్లు కూడా పాల్గొని విజయవంతం చేశారు.

విలేకరుల సమావేశంలో తెలంగాణ ఇన్చార్జి, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీర రాజునాయక్, షేక్ ఆరిఫ్, కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి బుగిడి అనూప్ కుమార్ కూడా పాల్గొని మాట్లాడారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి డా. ఏ.ఎస్.రావు, ఆదిలాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు గుళ్లపల్లి ఆనంద్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోలంపల్లి అశోక్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సాక్షిలో తప్పుడు రాతలు



- రాష్ట్రాన్ని అప్పుల కూప్పగా మార్చి... అప్పుడే అన్ని అమలు చేయాలంటూ పెడబొబ్బలు
- వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేశారు
- అరాచకాలు, హత్యలు, గంజాయికి అడ్డాగా రాష్ట్రాన్ని మార్చారు
- 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయినా పట్టించుకోలేదు
- మాచర్లలో అరాచకం సృష్టించిన ఖైదీని పలకరించేందుకు వెళ్లిన జగన్ రెడ్డి ఎలాంటి వాడో ప్రజలే అర్థం చేసుకున్నారు
- మాట తప్పడం... మడమ తిప్పడం జగన్ రెడ్డికి మాత్రమే తెలుసు
- చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తారు
- ఇకనైనా జగన్ రెడ్డి మారాలి... లేదంటే ప్రజలు ఛీ కొట్టడం ఖాయం
- సాక్షిలో తప్పుడు రాతలపై మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం

మంగళగిరి,మహానాడు:

పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు సాక్షి, జగన్ రెడ్డి తీరు ఉందని అధికారంలో ఉన్న ఐదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి... అరాచకాలు, హత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్ కు ఏపీని కేరాఫ్ గా మార్చి.. నేడు కూటమి అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అప్పుడే హామీలన్నీ అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టడం సిగ్గుచేటని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో పీతల సుజాత మాట్లాడుతూ.. మాట తప్పడం మడమ తిప్పడం జగన్ రెడ్డికి మాత్రమే తెలుసు... మా నాయకుడు మాట ఇస్తే తప్పరు ఖచ్చితంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం. ఒక్కొక్కటిగా నెరవేరస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు బుద్ధి రాక పోవడం సోచనీయం. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకొని నెలకూడా కాకుండానే సాక్షిలో తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. వైసీపీ, సాక్షి దిగజారుడు తననానికి నిదర్శనం ఇది.

వైసీపీ పాలనలో అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రజలకు వైసీపీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారు. దాదాపు 65 లక్షల మందికి రూ. 4,408 కోట్లు అట్టహాసంగా రికార్డు స్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేశారు. పెంచిన వెయ్యితో కలిపి రూ. 7000 పింఛన్ ఇంటి వద్దే అందించారు. ఇవి మీ కంటికి కనిపంచడంలేదా..? వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు 60మంది అవ్వతాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు.

ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పాం ... ఖచ్చితంగా అమలు చేస్తాం. సాక్షిలో రాసిన ఆడబిడ్డ నిధిని కూడా అందిస్తాం ... జగన్ రెడ్డిలా మాట ఇచ్చి మడమ తప్పే ప్రభుత్వం కాదు. ఆడ బిడ్డ నిధి నియమ నిబంధనలకు అర్హులైన వారందరికి అందిస్తాం. సాక్షిలో రాతలు జగన్ రెడ్డి భార్య భారతి రెడ్డి ఒక మహిళా ఓటర్ అని ఆమెకు కూడా ఆడబిడ్డ నిధిని వర్తింప చేయమని రాసినట్లు ఉంది.

2019లో వైసీపీ గవర్నమెంట్ వచ్చాక అమ్మఒడి కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారు. మరి ఎప్పుడు అమలు చేశారు? ఎంత మందికి ఇచ్చారు? అందులో స్కూల్ మెయింటెన్స్ అంటూ కోతలు పెట్టి పిల్లలను మోసం చేశారు. అదికూడా అధికారం చేపట్టిన సంవత్సరం తారువాత అమ్మఒడిని అమలు చేశారు.

పత్రిక, టీవీ ఉందని తప్పుడు రాతలు రాస్తే ప్రజలు నమ్ముతారని అనుకోకండి. ఇకనైనా జగన్ భ్రమనుండి బయటకు రావాలి. ఆకాశం మీద ఉమ్మివేస్తే తిరిగి మీ మీదే పడుతుంది అది మీరు గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో నెట్టారు. దాదాపు రూ. 2 లక్షల కోట్ల బకాయిల పెట్టారు అవి ఎవరు తీర్చాలి? మీరు దోచుకుని దాచుకుని పోయారు. మీరు తిన్న సొమ్ములకు కూటమి భాద్యత వహించాలా? అభివృద్ధి సంక్షేమానికి కూడా తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు.

చంద్రబాబును గాని కూటమి ప్రభుత్వాన్ని గాని ప్రశ్నించే హక్కు మీకు లేదు. ఆసరా పేరుతో మహిళలకు అన్యాయం చేశారు. చేయూత పేరుతో చేతివాటం చూపించారు. వంద హామీలు ఇచ్చి 80 హామీలు అమలు చేయలేదు. అందుకే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారు. మీకు ఉన్న 151 ఎమ్మెల్యేల్లో మధ్యలో ఉన్న ఐదును తీశారు. ఈసారి ఉన్న పదకొండులో ఒకటి లేపేస్తారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. అరాచకాలు, హత్యలు, గంజాయి, మాధక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్ గా మార్చారు. ఎన్సీఆర్బీ రిపోర్టులో కూడా వైసీపీ పాలనలో నేరాలు పెరిగాయని చెప్పింది అయినా పట్టించుకోలేదు. వైసీపీ పాలనలో 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు. ఆ కుటుంబాల బాధ ఎవరు తీరుస్తారు. ఆ కుంటుంబాలను ఎప్పుడైనా పట్టించున్నారు?

ప్రజల భూములను కొట్టేసేందుకు మీరు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు రద్దు చేశాం. అన్నా క్యాంటీన్ లు తెరుస్తున్నాం.

దమ్ముగా ధైర్యంగా ప్రజలను జగన్ రెడ్డి కలవలేదు. ప్రజల్లోకి వెళ్లాలంటే జగన్ రెడ్డికి పరదాలు కావాలి. జగన్ రెడ్డి ప్రజా తీర్పు గౌరవించకుండా మాచర్లలో అరాచకం సృష్టించి ప్రజలను ఊచకోత కోసి ఎన్నికల్లో విధ్వంసం సృష్టించి కటకటాల్లోకి వెళ్లిన ఖైదీని పరామర్శించి అతన్ని మంచివాడని చెబుతున్నాడు. అలాంటి జగన్ ఎలాంటి వాడో ప్రజలకు అర్థం అయ్యింది.

ఇకనైనా జగన్ రెడ్డి మారాలి. లేదంటే ప్రజలు ఛీ కొట్టడం ఖాయం. మా నాయకుడు తప్పును ఉపేక్షించరు... ప్రజలకు ఎక్కడ కష్టం కలిగినా నష్టం కలిగినా ఒప్పుకోరు. లోకేష్ బాబు టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నారు. చంద్రబాబు పాలనలోనే ఎక్కువ టీచర్ పోస్టులు ఇచ్చారు. అత్యధిక టీచర్ పోస్టులు ఇచ్చిన ఘనత ఆయనదే. వైసీపీ పాలనలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారు. టెట్ లో క్వాలిఫై కానివారికోసం మరోసారి పరిక్షను నిర్వహించేందు చర్యలు చేపట్టి నట్లు మా మంత్రి లోకేష్ బాబు తెలిపారు. వారు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# శ్రీవాణి ట్రస్టు వసూలు చేసిన డబ్బు ఏమైంది?

- తిరుమల పవిత్రత కాపాడండి బాబూ..
- అన్య మతస్థులను తక్షణమే తొలగించాలి
- ఉచిత దర్శనంపై పరిమితి ఎత్తేయాలి
- విరాళాలు, హుండీ ఆదాయంపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించాలి
- భక్తులకు అందుబాటులో ఉండే అద్దెలను నిర్ణయించాలి
- బాబుకు బీజేపీ ఎంపి లక్ష్మణ్ లేఖ





హైదరాబాద్,మహానాడు:

తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడి, హిందూభక్తుల మనోభావాలు గౌరవించాలని బీజేపీ ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్ కోరారు. ఆమేరకు ఆయన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.

*శ్రీయుత చంద్రబాబు నాయుడు గారికి,*
*గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి,*
*ఆంధ్రప్రదేశ్.*

ఆర్యా...

విషయం: తిరుమల దేవస్థానంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించడంతో పాటు, శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, తిరుమల పవిత్రతనుకాపాడాల్సిందిగా వినతి

ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మీకు శుభాభినందనలు. మీ పాలనలో ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా, అభివృద్ధి పథంపై అగ్రపథాన పయనించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆరాధ్యులు. దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు శ్రీవారిని దర్శించుకొని,మొక్కులు చెల్లించుకుంటారు. అయితే, గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పవిత్ర తిరుమలకు అవినీతి మకిలి అంటుకున్నది , భక్తుల సౌకర్యాలు మృగ్యమయ్యాయి, అన్యమతాల ఉనికితో సనాతన ధర్మానికి విఘాతం వాటిల్లింది.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, తిరుమల ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.


1. గత కొంతకాలం వరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అవినీతి అరోపణలు వచ్చాయి. టీటీడీ అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. అర్హతలను బట్టి కాకుండా సొంత మనుషులతో టీటీడీని నింపారు. ఇందులో అన్య మతస్థులు కూడా ఉండడం దారుణం. టీటీడీని ప్రక్షాళన చేసి అన్య మతస్థులను తక్షణమే తొలగించాలి. అర్హతలను అనుసరించి హిందువులతో టీటీడీ నియామకాలు చేపట్టాలి.
3. శ్రీవాణి ట్రస్టుకు రూ.10,000 విరాళం ఇస్తే సామాన్య భక్తులకు కూడా వీఐపీ దర్శనం కల్పించేవారు. ఇలా భక్తుల నుంచి వసూలు చేసిన డబ్బు ఏమైంది? ఇది పక్కదారి పట్టిందా.. లేక సక్రమంగా వినియోగం జరిగిందా విచారణ జరిపించాలి.
4. అధికారంలో ఉన్నవాళ్లు తమకు కావాల్సిన వాళ్లకు టీటీడీ కాంట్రాక్టులు కట్టబెట్టారు. కొనుగోళ్లలో కమిషన్లు నొక్కేశారు. ముఖ్యంగా అన్నదానానికి సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ పెద్దఎత్తున అవినీతికి పాల్పడినట్టు వార్తలు వచ్చాయి. ఇందుకు ప్రతిఫలంగా టీటీడీ పెద్దలకు భారీగానే చెల్లించుకున్నారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పక్కదారి పట్టిన సొమ్మును తిరిగి వసూలు చేయాలి.
5. శ్రీవారికి భక్తులు ఇచ్చిన కానుకలు, విరాళాలు, హుండీ ఆదాయంపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించాలి. పక్కదారి పట్టినట్టు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
6. గత ప్రభుత్వంలో భక్తిని వ్యాపారమయంగామారుస్తూ వెంకటేశ్వరస్వామి దర్శనం టికెట్లు గణనీయంగా పెంచారు. వ్యాపార కోణంలో కాకుండా సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని దర్శనం టికెట్ల ధరలు నిర్ణయించాలి.
7. ఉచిత దర్శనానికి పరిమితి విధిస్తున్నారు. ఆ రోజు పరిమితి దాటి భక్తులు వస్తే, వారిని అక్కడే నిలిపి వేస్తున్నారు. ఉచిత దర్శనంపై పరిమితి ఎత్తేయాలి. అందరినీ దర్శనానికి అనుమతించాలి. ఉచిత దర్శన వ్యవస్థను మెరుగుపర్చాలి.
8. టీటీడీ వసతి గృహాల్లో గదుల అద్దె భారీగా పెంచారు. దీనిని పరిశీలించి, భక్తులకు అందుబాటులో ఉండే అద్దెలను నిర్ణయించాలి.
9. ఆన్‌లైన్ వ్యవస్థలో గందరగోళాన్ని నివారించాలి. దర్శనం స్లాట్ బుకింగ్, రూమ్ బుకింగ్ వంటివి సామాన్య భక్తులు కూడా యాక్సెస్ చేసేలా సింప్లిఫైడ్‌ఆన్ లైన్ వ్యవస్థను తీసుకురావాలి.
10. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదన్న మంచి ఆలోచనతో దివంగత ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు టీ, కాఫీ, టిఫిన్, లంచ్, డిన్నర్ వంటివి సమయానుగుణంగా, నాణ్యంగా అందేవి. కానీ గత ఐదేళ్లుగాక్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నపానీయాలు సక్రమంగా అందడం లేదు. ఇచ్చేవి కూడా నాణ్యతారాహిత్యంగా ఉన్నాయి. గంటల పాటు క్యూలైన్లలో ఉన్న భక్తులకు నాణ్యమైన అన్నపానీయాలు అందించాలి.
11. తిరుమలలో పారిశుద్ధ్యం లోపించింది, మెరుగుపర్చాలి. ఆలయ పరిసరాలు, క్యూకాంప్లెక్స్, కంపార్ట్ మెంట్లు తదితర ప్రాంతాల్లో తిరుమల పవిత్రతను కాపాడేలా పరిశుభ్రతను నెలకొల్పాలి.
12. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీవారి ప్రసాదం లడ్డు నాణ్యత క్షీణిస్తూ వచ్చింది. ఒకప్పుడు తిరుపతి లడ్డూ నెల రోజులయినా సరే సువాసనతో, నాణ్యతతో ఉండేది. ఇప్పుడు రెండు రోజులకే లడ్డూ పాచిపోతుంది. రుచి కూడా తగ్గిపోయింది. తిరుపతి లడ్డూ నాణ్యతను, రుచిని పునరుద్ధరించాలి.
13. గతంలో గంజాయి, మద్యం, మాంసాహారం తిరుమల కొండపైకి తీసుకొచ్చి దేవస్థానాన్ని అపవిత్రం చేసిన ఘటనలు కోకొల్లలు. ఇలాంటి వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి.
14. తిరుమలలో అన్యమత ప్రచారం నిషిద్ధం. కానీ నిఘా వైఫల్యంతో గత ఐదేళ్లలో అన్యమత ప్రచార కార్యక్రమాలు సాగాయి. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ అన్య మత ప్రచారానికి సంపూర్ణంగా అడ్డుకట్ట వేయాలి.
15. అన్యమతస్థులు శ్రీవారిని దర్శించుకుంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిన ఆనవాయితీ ఉండేది. గత ప్రభుత్వం దీనిని రద్దు చేసింది. దీనిని పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకోవాలి.
16. పురావస్తు శాఖ అనుమతి లేకుండా తిరుమలలోని దాదాపు 800 ఏండ్ల నాటి ప్రాచీన పర్వేట మండపాన్ని గత టీటీడీ పాలక వర్గం కూల్చివేసింది. అలిపిరి దగ్గర ఉన్న పడాల మండపాన్ని కూడా కూల్చివేసే ప్రయత్నం చేసింది. అధ్యాత్మిక, ప్రాచీన వైభవానికి ప్రతీకలైన కట్టడాలన కూల్చిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.
17. రాజకీయ ప్రయోజనాల కోసం రూ.150 కోట్ల టీటీడీ నిధులను తిరుపతి కార్పొరేషన్ లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్ల కోసం వినియోగించారు. ఇష్టారీతిన టీటీడీ నిధుల బదలాయింపును అడ్డుకోవాలి.
18. టీటీడీ రాష్ట్ర ప్రభుత్వానికి అందించే ఆర్థిక సాయాన్ని ప్రతి ఏడాది రూ.2.5 కోట్ల నుంచి ఒక్కసారిగా రూ.50 కోట్లకు పెంచారు. దీనిని పరిశీలించాలి. ఇలా టీటీడీ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన సాయం అన్య మతాలకు వినియోగం కాకుండా చూడాలి.
19. గతంలో "మన గుడి" కార్యక్రమం కింద హిందూ ఆలయాల నిర్మాణాలకు టీటీడీ రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించేది. గత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిలిపి వేసింది.

దీనిని పునరుద్ధరించాలి.

20. తిరుమల ఏడు కొండల పర్యావరణాన్ని పరిరక్షించాలి. కొండను కాంక్రీట జంగిల్‌గా మార్చకుండా, పర్యావరణ అనుకూల చర్యలు తీసుకోవాలి. తిరుమల పర్యావరణాన్ని, వన్యప్రాణులను, పవిత్రతను కాపాడాలి.

సనాతన ధర్మ పరిరక్షణకై తిరుమల పవిత్రతను కాపాడుతూ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని తిరుమల అధ్యాత్మిక క్షేత్ర పవిత్రతను కాపాడే దిశగా కార్యాచరణ చేపడుతారని ఆశిస్తున్నాను.

# 317 జీవో బాధిత ఉద్యోగుల శాశ్వత పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీలో నిర్ణయం



- తుది నివేదికను త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి నివేదిస్తాం
- 317 జీవో బాధిత ఉద్యోగులు ఆందోళన చెందవద్దు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జీవో.317 బాధిత ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీవో నెంబర్ 317 ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగుల స్థానికత, ప్రెసిడేన్షియల్ ఆరర్, జిల్లాల విభజన, జోన్ మరియు మల్టీజోనల్, స్పౌజ్ బదిలీల అంశాలపై జీవో. 317 బాధిత ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. పలు సూచనలను, ప్రతిపాదనలను మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తీసుకొచ్చారు. మంత్రి దృష్టికి తీసుకవచ్చిన పలు అంశాలపై సానుకూలంగా స్పందించారు.

బాధిత ఉద్యోగ, స్పౌజ్ బదిలీ లపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. జీ వో 317 బాధితుల సమన్వయ కమిటీ ప్రతినిధులు ప్రతిపాదించిన పలు అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. 317 జీవో పై బాధిత ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ త్వరలో తగు నిర్ణయం తీసుకుంటుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సమస్యల పరిష్కారంపై క్యాబినెట్ సబ్ కమిటీ తుది నివేదికను త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి నివేదిస్తామన్నారు. 317 జీవో బాధిత ఉద్యోగులు ఆందోళన చెందవద్దుని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 07, జులై 2024

# తిరుపతి టిడిఆర్ బాండ్ల అవినీతి లెక్కలు తేల్చాలి

- మాస్టర్ ప్లాన్ రోడ్ల మాయాజాలం నిగ్గు తేల్చాలి
- బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి



**తిరుపతి, మహానాడు:**

తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి సమగ్ర దర్యాప్తుకు ఆదేశించి ఎన్డీఏ కూటమిపై రాష్ట్ర ప్రజలలో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాలని బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.

తిరుపతి నగరపాలక సంస్థలో గతంలో పనిచేసి టిడిఆర్ బాండ్ల దందాకు సహకరించిన కమీషనర్లను,టౌన్ ప్లానింగ్ కీలక అధికారి,సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులను వెంటనే సస్పెండ్ చే సి, కార్పొరేటర్లను కష్టడీలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తిరుపతి మాజీ ఎమ్మెల్యే పీఏగా పనిచేస్తూ కార్పొరేటర్ గా అవతారం ఎత్తి నగరపాలక సంస్థలోనే కాకుండా తిరుపతి నియోజక వర్గంలోని ప్రభుత్వ శాఖలలో రాజ్యాంగేతర శక్తిగా మారి, టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన కార్పొరేటర్ రామస్వామి వెంకటేష్ తో సహా.. నగరపాలక సంస్థ మాజీ కమిషనర్లు, మరో ఐదు మంది కార్పొరేటర్లు పార్టీ కీలక వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ అధికారుల ద్వారా అదుపులోకి తీసుకొని విచారిస్తే టిడిఆర్ బాండ్ల రూపంలో జరిగిన భారీ దోపిడీ వెలుగులోకి వస్తుందన్నారు.

రామస్వామి వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే పీఏ, కార్పొరేటర్ కాక ముందు ఉన్న ఆస్తులు ఎన్ని? ఈ 5 సంవత్సరాలలో అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎన్ని? అన్నదానిపై సమగ్ర విచారణ జరపాలని నమ్మలేని నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు.

నగరాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చినవారికి, అధికార బలంతో నిర్బంధంగా భూములు లాక్కున్న వారికి రావల సిన టిడిఆర్ బాండ్లను సకాలంలో ఇవ్వకుండా "బ్లాక్ మెయిల్" చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయంతో కుమ్మక్కై వ్యవసాయ భూములను కమర్షియల్ భూములుగా మార్చి భూములు ఇచ్చిన వారిని ఏమార్చి, బెదిరించి దండుకున్న సొమ్మును వెంటనే ప్రభుత్వ ఖాతాలో జమ చేసి భూ బాధితులకు టిడిఆర్ బాండ్లు ఇచ్చి న్యాయం చేయాలన్నారు.

తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో టిడిఆర్ బాండ్ల రూపంలో ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి ప్రజాధనాన్ని కొల్లగొట్టిన మాస్టర్ మైండ్ అధికారులను,ప్రతిపక్ష కార్పొరేటర్లను జ్యూడిషియల్ కస్టడీలోకి తీసుకొని రికవరీ చేయాలన్నారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో టిడిఆర్ బాండ్ల పేరుతో భారీ కుంభకోణం జరిగింది. అందులో తిరుపతి నగరపాలక సంస్థ "టాప్ టు"లో ఉందన్నారు. గత ప్రభుత్వంలో పార్టీ కోసం పని చేసిన నాయకులను, కార్యకర్తలను అభిమానులను పక్కన పెట్టి, మాజీ ఎమ్మెల్యే పీఏగా అధికారాన్నంతా తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాధనాన్ని దోపిడీ చేసిన కార్పొరేటర్ రామస్వామి వెంకటేష్ "బ్యాంకు ఖాతాలను సీజ్"చేసి, అక్రమ ఆస్తుల చిట్టాను ప్రభుత్వ నిఘా సంస్థల ద్వారా సేకరించి స్వాధీనం చేసుకోవాలన్నారు.

తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే పిఏగా, కార్పొరేటర్‌గా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన ఆస్తులపై,భూ దందాలపై,సెటిల్మెంట్ లపై రామస్వామి వెంకటేష్ కార్పొరేటర్ చేసిన అరాచకాలపై రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో టోల్ ఫ్రీ నెంబర్ పెడితే బాధితులంతా క్యూ కడతారన్నారు.

తిరుపతి నగరపాలక సంస్థ టిడిఆర్ బాండ్ల కుంభకోణాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో కూడిన పత్రాలను, ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపుతున్నానని అక్రమార్కులకు సహకరించిన అధికారులకు శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదన్నారు.

# అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్



**జమ్ము కాశ్మీర్,మహానాడు:**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు అధికారులు శనివారం ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపి వేసినట్టు స్పష్టం చేశారు. బాల్తాల్, పహల్గాం మార్గాల్లో గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో యాత్రికుల భద్రత నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు.

శనివారం భారీ వర్షాలు పడే అవకాశం లేదని, అయితే అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అప్రమత్తతలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అమర్‌నాథ్ ఆలయ గుహ, శేషనాగ్ శిఖరం వద్ద ఉష్ణోగ్రత గరిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుందని, ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపో వచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాగల 4 రోజులలో పెద్ద వర్షపాతం ఉండదని, అయితే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది.

# మరి ఆ భూభాగం ఏపీకి ఇచ్చేస్తారా?



1956 నవంబరు 1 వతేదీ వరకూ మరియు ఆ తరువాత ఖమ్మం జిల్లా ఏర్పడేవరకూ భద్రాచలం రెవిన్యూ డివిజన్ తూర్పు గోదావరి జిల్లాలో ఉండేది. ఖమ్మం జిల్లా వరంగల్ జిల్లాలో కలిసి ఉండేది.

వరంగల్ నుండి విడగొట్టి ఖమ్మం జిల్లా ఏర్పాటు చేసినప్పుడు భద్రాచలం రెవిన్యూ డివిజన్‌ను ఖమ్మం జిల్లాలో కలిపారు. తాలుకాలు ఉన్నప్పుడు వెంకటాపురం, భద్రాచలం, చింతూరు తాలూకాలు భద్రాచలం రెవిన్యూ డివిజన్‌లో ఉండేవి.

మండలాలు ఏర్పాటు అయిన తర్వాత ఆ మూడు తాలూకాలను 8 మండలాలుగా విడగొట్టారు.

అవి (1) వాజేడు (2) వెంకటాపురం ( ప్రస్తుతం ఈ రెండు మండలాలు ములుగు జిల్లాలో కలిపారు)(3) చర్ల(4) దుమ్ము గూడెం (5) భద్రాచలం (చర్ల, దుమ్ముగూడెం మరియు భద్రాచలం టౌన్‌లు ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నాయి)(6) కూనవరం(7) వరరామచంద్రపురం(8) చింతూరు.

భద్రాచలం రూరల్ మండలాన్ని ఎటపాక మండలం చేశారు. ఈ ఎటపాక మండలం, కూనవరం, వరరామచంద్రపురం, చింతూరు మండలాలను ఆంధ్ర ప్రదేశ్‌లో కలిపారు.

ఇవికాక.. కుకునూరు, ఏలేరుపాడు మండలాలు, బూర్గంపాడు మండలంలోని 7 గ్రామాలను ఏలూరు జిల్లాలో కలిపారు. ఈ ప్రాంతం అప్పట్లో ఖమ్మం జిల్లాలో ఉండేది. ఈరోజుకీ భద్రాచలం రెవిన్యూ డివిజన్ మొత్తం రెవిన్యూ రికార్డులు.. ఆర్ ఎస్ ఆర్, ఎఫ్ ఎం బి.,లు వగైరాలు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నట్లే ఉంటాయి. ౦ఈ విషయాన్ని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించి ఆంధ్రప్రదేశ్ కి చెందిన భూభాగాన్ని (1956 నవంబరు 1 వ తేదీనాటికి ఉన్నది ఉన్నట్లుగా) తెలంగాణా రాష్ట్రం తిరిగి ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చివేయాలి.

**- దామోదర ప్రసాద్**

ఎపి -తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులతో ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష





# గ్రామీణ నిరుద్యోగులపై దృష్టి పెట్టండి

- వారం రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తాం
- ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం సంతృప్త స్థాయిలో చేపట్టాలి
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, RWS బడ్జెట్ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మహానాడు:**

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. శనివారం ఆయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు, వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందని వివరించారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాదిమంది బీటెక్ పూర్తి చేసి, స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని, ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారని వివరించారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కి పరిమితం చేయకుండా, మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాదులోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై పెట్టాలని తెలిపారు.

ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూ డికతీత పనులు చేపట్టారు, రైతులు ఉచితంగా ఆ పూడిక మట్టిని పొలాలకు తరలించుకున్నారు, అయినా అవి పక్కకు పెట్టి గత పది ఏళ్లలో మిషన్ భగీరథ పేరిట 25 వేల కోట్లు ఖర్చు చేయడంపై అధికారులను ఆరా తీశారు. ఉపాధి హామీలోని పూడికతీత పనులను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

గత ఐదు సంవత్సరాల కాలంలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యం చెప్పారు. ఈసారి ఆ పొరపాటు జరగవద్దని తెలిపారు. స్వీపర్ల వేతనాలు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన వివరాలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15వ తేదీ వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఆ నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు.


మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పు చెల్లిస్తామని 30 వేల కోట్లు రుణం తీసుకొచ్చారు, కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని డిప్యూటీ సీఎం అన్నారు. కార్పొరేషన్ విఫలం కావడం మూలంగా ప్రభుత్వమే ఆ అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారు అనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు.

60 శాతం మంది మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారని అధికారులు తెలిపారు. 30 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోకపోతే అర్థం లేదని డిప్యూటీ సీఎం అన్నారు. మిషన్ భగీరథ నీటి నాణ్యత, ఆరోగ్యం తదితర అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్యం చేయాలని అధికారులను కోరారు.

మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఒక ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తనియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ వాకిటికు అమెరికా ఆహ్వానం

- క్లైమెట్ క్రైసెస్ ఫర్ వెదర్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ ప్రాజెక్టులో పార్టిసిస్పెంట్‌గా ఆహ్వానం



**హైదరాబాద్,మహానాడు:**

అమెరికా ప్రభుత్వం ఆహ్వానం మేరకు క్లైమెట్ క్రైసెస్ ఫర్ వెదర్ఇన్‌ఫ్లూయెన్సర్స్ ప్రాజెక్టులో పార్టిసిస్పెంట్‌గా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక సీనియర్ జర్నలిస్ట్ వాకిటి వెంకటేశం ముదిరాజ్.

ఈ ప్రాజెక్టు ఈ నెల 6వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అమెరికా లోని వాషింగ్టన్ డీసీ, ఓక్లహామ్,కొలరాడో, ఫ్లోరిడా ప్రాంతాల్లో పర్యటించి, వాతావరణంపై అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఈ అధ్యయన నివేదికను అమెరికా ప్రభుత్వానికి అప్పగించి, సుమారు నెల రోజుల తర్వాత తిరిగి ఇండియాకు చేరుకోవాల్సి ఉంటుంది.


ఇప్పటికే గూగుల్ న్యూస్ ఇన్సియేటివ్ ప్రాజెక్టులో భాగస్వామి అయిన వాకిటి, 25 ఏళ్లుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో వివిధ స్థాయిల్లో చేశారు. యాదాద్రి జిల్లా యాదగిరి గుట్ట మండలం మారుమూల గ్రామం మాసాయిపేటలోని సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి.

1999లో ప్రజా శక్తి తెలుగు దిన పత్రిక నుంచి పత్రిక రంగంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ సబ్ ఎడిటర్, చీఫ్ సబ్ ఎడిటర్‌గా వివిధ స్థాయిలో పని చేశారు. ఆ తర్వాత తెలుగులో నెంబర్ వన్ న్యూస్ ఛానల్ టీవీ9 లో సబ్ ఎడిటర్ నుంచి డెస్క్ ఇన్‌చార్జ్ వరకు సుమారు 16 ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పని చేశారు.

ఆ సమయంలో టీవీ9 చేపట్టిన వివిధ ప్రయోగాల్లో భాగస్వామి అయ్యారు. పొలిటికల్, క్రైం, రూరల్, అర్బన్, వెదర్, సైన్స్ న్యూస్ కవర్ చేసే అవకాశాన్ని దక్కించుకుని, అందులో అపార అనుభవం సంపాదించారు. అనంతరం 99టీవీ, సీవీఆర్, భారత్ టుడే, స్వతంత్ర, ఐన్యూస్ వంటి ఛానళ్లకు అవుట్ పుట్ఎడిటర్‌గా సేవలు అందించారు.

ఈ క్రమంలోనే ఫేక్ న్యూస్ అరికట్టడానికి తన టీమ్ మెంబర్స్‌కి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ, తప్పుడు కథనాల కట్టడికి తన వంతు కృషి చేశారు. అంతే కాకుండా.. నీటి పారుదల, వ్యవసాయ రంగం, వలస కార్మికుల సమ స్యలను ఎత్తి చూపుతూ వివిధ కథనాలు ప్రచురితం చేసి, అటు ప్రభుత్వం, ఇటు అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొన్ని సమస్యలకు పరిష్కారం చూపగలిగారు. 2006 సునామీ సమయంలో డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లతో కలిసి, వరద బాధితులకు అత్యవసరాలు అందించ డంతో పాటు వరదలు, తుఫాన్ వార్తలను కవర్ చేయడంలో తన వంతు పాత్ర పోషించారు. వరదల నష్టాలు, తుఫాన్ బాధితుల ధీన స్థితి, విపత్తు గురించి విస్తృత కథనాలను ప్రత్యేకంగా న్యూస్ బులెటిన్లు ఏర్పాటు చేసి, ప్రసారం అయ్యేలా చేశారు. వాతావరణ వార్తల సేకరణపై మక్కువతో ఇప్పటికీ తన సోషల్ మీడియా అకౌంట్లల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్లు పెడు తున్నారు. తెలుగు మీడియాపై తనదైన ముద్ర వేసిన సీని యర్ జర్నలిస్ట్ వాకిటి వెంకటేశం ముదిరాజ్‌ని అమెరికా ప్రభుత్వం గుర్తించి, వెదర్ ప్రాజెక్టులో భాగస్వామి చేయడం, ఒక తెలంగాణ జర్నలిస్ట్‌కు దక్కిన అరుదైన గౌరవం.

# నాడు-నేడు.. సరిగ్గా సరిపోతుంది



గ్రీకు ఆక్రమణదారుడు సెల్యూకస్ చక్రవర్తి చంద్రగుప్త మౌర్య చేతిలో ఓడిపోయి అతని సైన్యం బందీ అయినప్పుడు, అతను తన అందమైన కుమార్తె హెలెన్‌ను వివాహం చేసుకునే ప్రతిపాదనను చంద్రగుప్త చక్రవర్తికి పంపాడు.

హెలెన్ సెల్యూకస్ యొక్క చిన్న కుమార్తె. ఆమె వివాహ ప్రతిపాదనను స్వీకరించిన ఆచార్య చాణక్యుడు ఆమెను చంద్రగుప్త చక్రవర్తితో వివాహం చేశాడు.కానీ పెళ్లికి ముందు, అతను హెలెన్ మరియు చంద్రగుప్తా ల ముందు కొన్ని షరతులను ఉంచాడు, దానిపై వారిద్దరూ వివాహం చేసుకున్నారు.

వారిద్దరి కలయిక వల్ల పుట్టిన బిడ్డ తమ రాజ్యానికి వారసులు కాకూడదనేది మొదటి షరతు! హెలెన్ విదేశీ మహిళ అని, ఆమెకు భారతదేశ పూర్వీకులతో ఎటువంటి సంబంధం లేదని కారణం చెప్పారు. హెలెన్ భారతీయ సంస్కృతి గురించి పూర్తిగా తెలియనిది.

రెండవ కారణం హెలెన్ విదేశీ శత్రువుల కుమార్తె. ఆమె విధేయత భారత్‌తో ఎప్పటికీ ఉండదు.

మూడవ కారణం ఏమిటంటే, హెలెన్ కుమారుడు, విదేశీ తల్లికి కొడుకు కావడం వల్ల, ఆమె ప్రభావం నుండి ఎప్పటికీ విముక్తి పొందలేడని మరియు భారత నేల పై గానీ, భారతీయ ప్రజలపైగానీ పూర్తిగా అతను విధేయంగా ఉండడని చాణక్య చెప్పారు.

ఆచార్య చాణక్యుడు హెలెన్ ముందు మరో షరతు పెట్టాడు, ఆమె చంద్రగుప్తుని దేశ పనిలో ఎప్పుడూ జోక్యం చేసుకోదని మరియు రాజకీయాలకు మరియు పరిపాలనా అధికారాలకు పూర్తిగా దూరంగా ఉంటుందని.

కానీ గృహ జీవితంలో హెలెన్‌కు పూర్తి అధికారం ఉంటుంది.

ఆలోచించండి... భారతదేశంలోనే కాదు, ఆచార్య చాణక్యుడు లాంటి రాజనీతిజ్ఞుడు, గొప్ప రాజకీయవేత్త ప్రపం చంలో ఎక్కడా మరొకరు లేరు.

కానీ దురదృష్టం చూడండి! ప్రస్తుతం దేశం అలాంటి ఓ విదేశీ మహిళ కొడుకును పొందింది. భారతదేశం మరియు భారతీయ పౌరుల ప్రయోజనాలను అతను ఎప్పుడూ పట్టించుకోడు. విదేశాలకు వెళ్లి భారత్‌పైనా, భారతీయుల పైనా ఎప్పుడూ విషం చిమ్ముతూనే ఉంటాడు. భారత్‌ను అవమానిస్తూనే ఉన్నాడు.

**- యోగా**

6
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024

## జనం ఎదుటే చేపల దోపిడీ

మ[్రి]పాడు, మహానాడు:

నెల్లూరు జిల్లా మ[్రి]పాడు మండల పరిధిలోని పడమటి నాయుడు పల్లి చెరువులో బహిరంగంగానే చేపల చోరీ వెలుగు చూసింది. ఆదివారం మార్కెట్‌లో అమ్ముకునేందుకు ... ఓ లారీలో చేరిన వ్యాపారులు చెరువులో చేపల వేటను నిర్వహించారు. పంచాయతీ అనుమతి లేకుండా శనివారం అక్రమంగా చేపల వేట సాగించారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులు నిద్రావస్థలో జోగుతుండడంతో లక్షలాది రూపాయల పంచాయతీ ప్రజాధనానికి గండి పడుతోంది. ఇలా పట్టిన చేపలను వాహనాలు తరలించటానికి వాహనాలను



సిద్ధం చేశారు. గ్రామాభివృద్ధికి నిధులను సమకూర్చే చెరువులోని చేపల్ని అనుమతి లేకుండా పట్టటమంటే.. ఇది బహిరంగ చోరీ కింద వస్తుందని, తక్షణం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకొంటున్నారు.

-బహదూర్

## రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించొద్దు

- రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ రాజ్యాంగ విరుద్ధంగా నడుచుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ అధినేత రాహుల్ గాంధీకి ఆయన బహిరంగ లేఖ రాశారు.

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...

రాహుల్ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని చెప్పిందేంటి? చేస్తున్నదేంటి అని ప్రశ్నించారు. ఒక చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని ప్రమాణం చేసి ఇంకో చేత్తో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో రాహుల్ గాంధీ కరచాలనం చేస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను రక్షించడం, గౌరవించడం మా బాధ్యత అన్నారు. రాజీవ్ హయాంలో తెచ్చిన యాంటీ డిఫెక్షన్ లా ను మ్యాండేటరీ చేస్తాం.. మరింత పటిష్టం చేస్తాం అన్నారు. కానీ దీనికి విరుద్ధంగా రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. రాజకీయ విలువలు, ధర్మసూత్రాలకు రాహుల్ కట్టుబడి ఉంటే పార్టీలో చేర్చుకున్న వారితో రాజీనామా చేయించలేదని ప్రశ్నించారు. కేశవరావుతో రాజీనామా చేయించినట్లు, పార్టీలో చేరిన మిగతా వాళ్ల రాజీనామా చేసి పార్టీలో చేరాలన్నారు.

నాగరికుడిగా, ఈ దేశ పౌరుడిగా ప్రశ్నిస్తున్నాను అని రాహుల్ అనేక సార్లు పార్లమెంటులో అన్నారు. మేము సుందర భారతం నిర్మిస్తామని అన్నారు. రాహుల్ నోటి నుండి చెప్పిన ప్రకారం తెలంగాణలో ఆరు గ్యారంటీలకు దిక్కు లేదు.

ప్రజా ప్రతినిధుల పార్టీ మార్పును నిస్సిగ్గుగా ఎలా స్వీకరిస్తారు ? మాజీ స్పీకర్ ను చేర్చుకుంటున్నామని గర్వంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం ? రాహుల్ వీటిని ఎలా సమర్ధించుకుంటారు.

ఈ లేఖ అంశాన్ని ఇక్కడితో వదలం.. జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తాం.. స్వయంగా రాహుల్ దీనికి సమాధానం చెప్పాలి. రాహుల్ మీద బీజేపీ అక్రమ కేసులు వేసి, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసి, అయన క్వార్టర్ ఆగమేఘాల మీద రద్దు చేసి అమానుషంగా ప్రవర్తించినప్పుడు పార్టీలకు అతీతంగా సానుభూతి



చూపించాం.

సర్వోన్నత న్యాయస్థానం మీద నమ్మకం ఉందని రాహుల్ అన్నారు.. అదే సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పార్టీ మారిన వారి సభ్యత్వం రద్దు కావాలని చెబితే తెలంగాణ కాంగ్రెస్ స్పీకర్ ను ఎందుకు మీరు ఆదేశించరు. డబల్ స్టాండర్డ్ మూలంగా మోడీ ఈ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కోల్పోయి మిత్రపక్షాల సహకారంతో గద్దెనెక్కాడు

రాహుల్ మీ డబల్ స్టాండ్స్ చూసి మిగతా రాష్ట్రాల ప్రజలు మిమ్మల్ని ప్రశ్నించరా ? మిమ్మల్ని ఎలా నమ్ముతారు? ఏడుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోలేని రాహుల్ దేశాన్ని ఎలా మెప్పిస్తాడు ? తెలంగాణలో చేరికల విషయంలో రాహుల్ గాంధీ మేం లేవనెత్తిన అంశాలపై ఖచ్చితంగా స్పందించాలి. ఆరుగ్యారంటీల పేరుతో తెలంగాణలోని అన్ని వర్గాలను వంచించారు. నిరుద్యోగులను అమానుషంగా మోసం చేసారు. మీరు ఇచ్చిన హామీలపై ఆశపడ్డ వర్గాలు భవిష్యత్తులో ఖచ్చితంగా మిమ్మల్ని నిలదీస్తారని బహిరంగ లేఖలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- వైసీపీ అక్రమాలపై విచారణలపై చర్చించాం
- రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశం అనంతరం మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ప్రజాప్రతినిధుల సమావేశానికి హాజరై వివిధ అంశాలపై చర్చించిన కలెక్టర్ ఆనంద్, జేసీ సేతు మాధవన్

నెల్లూరు,మహానాడు:

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉమ్మడి నెల్లూరు జిల్లాను సర్వ నాశనం చేశారు. ఏ విషయంలోనూ వృద్ధి లేదు. దగదర్తి ఎయిర్ పోర్టు, దుగరాజపట్నం పోర్టును సాధించుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2 వేలు ఎకరాలు ఖాళీ, ముత్తు కూరులో రిలయన్స్ భూములు 2200 ఎకరాలు ఖాళీ, పోర్టు ఎస్‌ఈజెడ్‌లో ఐదు వేల ఎకరాలు ఖాళీ....వీటన్నింటిలో పరి శ్రమలు, పెట్టుబడులు తేవడంపై చర్చించాం. కృష్ణపట్నం పోర్టు నుంచి తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరిస్తే ఉద్యోగాలు కోల్పోయిన 12 వేల మందికి తిరిగి ఉపాధి లభిస్తుంది.

ఇరిగేషన్ శాఖ పరిధిలో పార మట్ట ఎత్తకుండానే బిల్లులు



చేసుకున్న వైనంపై విచారణ జరపడంపైనా చర్చించాం. పీఓటీ చట్టం పేరుతో పేదల గొంతు కోసి వైసీపీ పెద్దమనుషులు తక్కువ ధరలకే భూములు కాజేసిన వైనంపై విచారణ జరపడంతో పాటు, తిరిగి పేదలకు భూములు చెందేలా చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లాం. జిల్లాలో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చి రైతు బిడ్డలకు న్యాయం జరగడమే ధ్యేయంగా పనిచేస్తాం. సమావేశంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కావ్యా కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

## అందరికీ మేలు జరిగేలా నిర్ణయాలు

- మంత్రి అనగాని సత్యప్రసాద్

హైదరాబాద్,మహానాడు:

ఈరోజు తెలుగు జాతి హర్షించే రోజు. విభజన చట్టంలోని సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రబాబు లేఖ పంపించారు. ఈరోజు జరిగిన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో అందరి సలహాలు తీసుకుని కూలంకషంగా చర్చించాం. పెద్ద ఎత్తున ఉద్యమం తర్వాత తెలంగాణ ఏర్పడింది. అందరికీ మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా మళ్లీ సమావేశమై చర్చించాలని ఇద్దరు సీఎంలు చెప్పారు. ఏపీలో ఇప్పటికే డ్రగ్స్ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ మహమ్మారి సమస్యలను ఇరు రాష్ట్రాల అడిషనల్ డీజీ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారు.

## ఉండవల్లిలో రంగా విగ్రహ ఏర్పాటు

- అమరావతిలో రంగా పేరిట స్మృతి వనం
- మంత్రి నారా లోకేష్‌కు విన్నవించిన కాపు జాగృతి నాయకులు

మంగళగిరి, మహానాడు :

ఉండవల్లిలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని పునర్నిర్మించాలని, రాజధాని అమరావతిలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి రంగా పేరిట స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని కాపు జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు చందు



జనార్ధన్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్ మంత్రి లోకేష్ ను కొరారు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఒక జిల్లాకు రంగా పేరును నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జొన్న రాజేష్ శుక్రవారం ఉండవల్లి ప్రజా దర్బార్ లో గ్రామీణాభివృద్ధి, ఐటీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర విభజన అనంతరం రాజధాని నిర్మాణంలో భాగంగా 2016 లో అమరావతిని రాజధానిగా నిర్ణయించారన్నారు. రోడ్ల విస్తరణ దృష్ట్యా ఉండవల్లిలో ప్రభుత్వం రంగా విగ్రహాన్ని తొలగించిందని గుర్తు చేశారు. అప్పటి నుంచి రంగా విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలంటూ పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేదని తెలిపారు. తాడేపల్లి, ఉండవల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో రంగాకు కులమతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారని తెలిపారు. ఉండవల్లి సెంటర్లో రంగా విగ్రహ ఏర్పాటుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు.



రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉండవల్లి సెంటర్‌లో ఏర్పడనున్న నాలుగు రోడ్ల కూడలి మధ్యలో రింగ్‌ను నిర్మించి, రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కూడలికి రంగా సెంటర్‌గా నామకరణం చేయాలని కోరారు. ఈ విజ్ఞప్తికి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని జొన్న రాజేష్ తెలిపారు.

### కమిషనర్‌కు వినతి పత్రం అందజేత...

ఉండవల్లి సెంటర్లో రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ, కాపు జాగృతి నాయకులు కమిషనర్ నిర్మల్ కుమార్ ను శుక్రవారం మధ్యాహ్నం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా రంగా కృషి చేశారని ఈ నేపథ్యంలో ఆయన సేవలకు గుర్తింపు నిస్తూ రంగా విగ్రహం ఏర్పాటు చేయాలని నాయకులు కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాపు జాగృతి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్న రాజేష్,దుర్గా మల్లేశ్వర రావు, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, కాపు జాగృతి నాయకులు సందు రామకృష్ణ (ఆర్కే నాయుడు), సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్-గోవా మధ్య కొత్త బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్

- ప్రధాని, రైల్వే శాఖ మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- గతంలో ఈ రైలు అవసరంపై రైల్వే మంత్రికి లేఖ రాసిన కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,మహానాడు:

తెలుగు రాష్ట్రాలనుంచి గోవా వెళ్లే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురందించింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామా (గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును (17039/17040) ప్రారంభించనుంది.

ఇప్పటి వరకూ వారానికి ఒకరైలు 10 కోచ్ లతో సికింద్రాబాద్ నుండి బయలుదేరి గుంతకల్ కు చేరుకొని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్ళే మరో 10 కోచ్ లతో కలిపి ఒక నూతన రైలుగా మారి గోవాకు ప్రయాణం సాగించేది. ఇది కాకుండా కాచీగూడ - యలహంక మధ్యన వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్ళే 4 కోచ్ లను కలిపేవారు. ఈ 4 కోచ్ లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ - గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు.

ఇలా సికింద్రాబాద్ - గోవా మధ్య రైళ్లన్నీ 100 ఆక్యుపెన్సీతో వెళ్లడం, చాలా మంది సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ మార్చి 16, 2024 నాడు రాశారు.

ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటన, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైల్వేశాఖ ఈ ప్రతిపాదనను పక్కన పెట్టాల్సి వచ్చింది.

మళ్లీ కేంద్రంలో మూడోసారి మోదీ సర్కారు అధికారం



లోకి రావడంతో.. ఈ ప్రాజెక్టు విషయాన్ని ఇటీవల రైల్వేశాఖ మంత్రిని కలిసిన సందర్భంగా కిషన్ రెడ్డి గారు గుర్తుచేశారు. దీనిపై అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించారు.

దీంతో సికింద్రాబాద్-వాస్కోడగామా (గోవా) మధ్య బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ శుక్రవారం ప్రకటించింది.

ఈ నిర్ణయంపై కేంద్రమంత్రి బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో అవసరమైన ఈ రైలును ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలిపారు.

ఈ బైవీక్లీ రైలు బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. వాస్కోడగామా నుంచి గురువారం, శనివారం తిరుగు ప్రయాణం అవుతుంది. ఇది సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బెళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుంటుంది.

## ఆవేశపడకు బొత్సా ...

- బొత్సకు కౌంటర్
- టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

పలమనేరు, మహానాడు:

హైదరాబాద్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమైన నేపథ్యంలో వైసీపీ నేత బొత్స చేసిన వ్యాఖ్యలను పలమనేరు టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ..

అక్కడ ఉంది జగన్ కాదు, చంద్రబాబు... మీ జగన్ రాగానే, ఏ చర్చలు లేకుండా, అప్పనంగా ఏపి భవనాలు అప్పగించింది మర్చిపోలేదు. ఢిల్లీలో ఏపీ భవన్ ఇచ్చేస్తాం అని చెప్పిన మాటలు మర్చిపోలేదు. బందర్ పోర్టులో వాటా ఇస్తామని చెప్పిన విషయమూ మర్చిపోలేదు. తాళాలు పగలగొట్టి ఏపీ ఆయుష్



భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయం కూడా మర్చిపోలేదు. పోలవరం నీళ్ళు కేసీఆర్ తీసుకుని వెళ్తాం అని చెప్పిన మాటా మర్చిపోలేదు.

పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కి చెప్పానని కేసీఆర్ చెప్పింది కూడా మర్చిపోలేదు. కేసీఆర్ కాళ్ల మీద విజయసాయి రెడ్డి పడిన విషయమూ మర్చిపోలేదని ఎద్దేవా చేశారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, సీనియర్ నేతగా చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పని చేస్తారన్నారు. మీలాగా కేసుల కోసం, ఆస్తులు కాపాడుకోవాల్సిన పని ఆయనకు లేదని పేర్కొన్నారు.

## పదకొండో నందస్వామి జగన్

- తిరుపతిలో అక్రమాలపై విచారణ చేపట్టాలి
- 8న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్

విజయవాడ, మహానాడు:

మాజీ ముఖ్యమంత్రి జగన్ పదకొండో నంద స్వామిగా అవతరించారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ అన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తప్పుచేసి జైలు కెళ్తే



మాజీ ముఖ్యమంత్రి పదకొండోనంద స్వామిగా వేదాలు చెబుతున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని విధ్వంసకర, అరాచక పాలన చేసి ఇప్పుడు కొత్త అవతారం ఎత్తాడని ఎద్దేవా చేశారు. అరాచక పాలనలో జగన్ మూడు అంకెల సంఖ్య నుండి రెండు అంకెల స్థానానికి పడిపోయాడు. ఇప్పటికైనా తన ప్రవర్తనలో మార్పు రావాలని శ్రీనివాస్ ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఎన్డీయే కూటమి కృషి చేస్తోందన్నారు. టీటీడీ కేంద్రంగా శ్రీవారి ఆస్తులు, నిధులను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఉద్యోగులకు ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయన్నారు. టీటీడీ లో షాపుల లైసెన్స్ లలో గోల్ మాల్ చేయటంలో వైసీపీ కీలక పాత్ర వహించిందన్నారు. టీటీడీలో 16 మందిని ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పని చేసినందుకు లైసెన్స్ ప్రొసీడింగ్స్ వ్యవహారం కీలకంగా మారిందన్నారు. భూమన ఇంటికి పిలిపించి పాత తేదీలు వేసి సంతకం చేసి గోల్ మాల్ చేశారు. వీటన్నిటిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని ప్రస్తుత ఈఓని కోరారు. వకుళ మాత రెస్ట్ హౌస్‌కి కొన్ని దుకాణాలను అనధికారికంగా మార్చుదామని చూసిన భూమన పై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలన్నారు. నేర ప్రవృత్తిలో మార్పు తీసుకొచ్చేందుకు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం సరికొత్త న్యాయ చట్టాలని తీసుకురావటం శుభ దాయకం. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈనెల 8వ నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ అన్నారు. ఈ విస్తృత స్థాయి కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీజేపీ నాయకులు హాజరవుతారన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 07, జులై 2024

# ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి

**గుంటూరు, మహానాడు :**
స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హిందూ కాలేజ్ సెంటర్లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, షేక్ జిలాని, ఎం.జె.ఎస్.ఎస్ నాయకులు పినపాటి మోహన్ రావు, దాసరి జాన్ బాబు, కవి బత్తుల విలసన్న, బాజీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నల్లపు నీలాంబరం, డోకిపర్రు శేషగిరి, ఆంధ్ర యూనివర్సిటీ జేమ్స్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.





# వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం

**వీరఘట్టం,మహానాడు:**
పార్వతీపురం మన్యం జిల్లాలో వీరఘట్టం మండలంలో తూడిలోని వైయస్సార్ విగ్రహాన్ని దుండగులు 2రోజుల క్రితం పాక్షికంగా ధ్వంసం చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని సచివాలయం గేటును విరగొట్టి సమీపంలో ఉన్న పంట పొలాల్లో విసిరేశారని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనలపై పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వీరఘోట్టం ఎస్.ఐ కళాదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్సిపి కార్యకర్త అజయ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్.. నిన్న వేంపల్లెలో టిడిపి మూకదాడిలో తీవ్రంగా గాయపడిన అజయ్ కుమార్ రెడ్డి



తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని సచివాలయంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.
మాధవరం క్రిష్టా రావు, బండారు లక్ష్మా రెడ్డి, సుధీర్ రెడ్డి, అరికెపూడి గాంధీ, మర్రి రాజశేఖర్ రెడ్డి, వివేకానంద కలిసారు.



**హైదరాబాద్,మహానాడు:**
ఏపీ-తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులతో సీఎం చంద్రబాబు సమీక్ష..



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుకి చిరు సత్కారం

# తెలుగు రాష్ట్రాల సీఎంలు కలవడం శుభసూచకం

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**హైదరాబాద్, మహానాడు:**
హైదరాబాదులో తెలుగు రాష్ట్రాల సీఎంల సమా వేశాన్ని ప్రజలు శుభసూచకంగా భావిస్తున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నఅన్నారు. రాష్ట్రాలు విడిపోయినా అన్న దమ్ముల్లా విభజన హామీల పరిష్కారం కోసం చర్చ జరుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ పట్ల ఉన్న ప్రేమ అర్థమవుతుంది. ప్రజల ఆకాంక్షల మేరకు ఇరు రాష్ట్రాల సీఎంలు మాట్లాడు తుంటే.. దీనిని రాజకీయంగా ఉపయోగించుకొని బురద జల్లాలని బీఆర్ఎస్ చూస్తోంది. కేసీఆర్, ఆయన పరివారానికి మనసున పట్టడం లేదు. తమలాగా ప్రజలను మభ్య పెట్టాలి అన్నట్లు చూస్తున్నారు. కేసీఆర్, జగన్ లు పదేళ్ల స్వార్థ రాజకీయాల తప్ప సమస్యల పరిష్కారం కోసం చర్చ చేయలేదు. రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయల సీమను రతనాల సీమ చేస్తా అని కేసీఆర్ అన్నాడు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు 7 మండలాలు ఆంధ్రలో కలిపార న్నారు. హంతకులే సంతాపం తెలిపినట్లు చేస్తున్నారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుంది. ఆంధ్ర నుంచి రావాల్సిన వాటా వదిలిపెట్టి ఇక్కడి సంపద అక్కడికి తరలించారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు.

తెలంగాణలో ఆర్థిక భూ దోపిడీ చేసిన బీఆర్ఎస్ ప్రజల సమస్యలు ఎప్పుడు ఆలోచన చేయలేదు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను.. కేసీఆర్ కుక్కలు చింపిన విస్తరి చేశాడు. కేసీఆర్ పార్టీ దినదిన గండం అన్నట్లు సాగు తుంది. కేసీఆర్ చేసిన పాపాలు కూడా రేవంత్ రెడ్డి కడగాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్, జగన్‌లు ఎప్పుడూ చీకటి భేటీలు అయ్యేవారు. కేసీఆర్ కుటుంబం ప్రతి దానిలో రాజకీయ ప్రయోజనాలు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రజల ప్రయోజనాలు చూస్తున్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# పేద పిల్లలకి హై క్వాలిటీ హెడ్యుకేషన్

- త్వరలోనే వీఆర్ స్కూల్, కాలేజ్ రెసిడెన్షియల్ ఓపెన్ చేస్తాం
- వచ్చే అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభించేందుకు కృషి చేస్తాం
- మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయ్
- లేఅవుట్‌లలోనే అధికం
- ఎవరిని వదిలి పెట్టం
- ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశాం
- నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటాం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో... అధికారులతో సమీక్షించిన మంత్రులు ఆనం, నారాయణ, అబ్దుల్ అజీజ్
- అధికారులకి దిశా నిర్దేశం

**నెల్లూరు,మహానాడు:**
రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయని...ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశామని... నివేదికలు రాగానే...లీగల్ యాక్షన్ తీసుకుంటామని... ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు.

నెల్లూరు మంత్రి క్యాంప్ కార్యాలయంలో...రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు... అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖలో జరిగిన అవినీతి, అవకతవకలు, లేఅవుట్ల విషయంపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భండా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయన్నారు. ఒక్క నెల్లూరు జిల్లానే కాదని...అనేక జిల్లాల్లో ...అర్బన్ అథారిటీస్, మున్సిపాలటీల్లో అక్రమాలు జరిగాయని...వాటిపైన ఎంక్వైరీ చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

అలాగే నెల్లూరు, కడప జిల్లాలకి త్రిమెన్ కమిటీ



వేశారన్నారు. ఆ నివేదికలు వచ్చిన తరువాత....ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోవాలో తీసుకొని ముందుకెళుతామని స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖలో అవకతవకలు పాల్పడిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నారాయణ హెచ్చరించారు.

వీఆర్‌లా కాలేజీ మిద్దెపైన సుమారు 300 మంది విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ క్యాంప్ పెట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో నారాయణ విద్యా సంస్థల నుంచి స్టాఫ్‌ని పెట్టి వారికి నెలకి రూ. 6 లక్షలు జీతాలు కూడా ఇచ్చామని చెప్పారు. విద్యార్థులందరికి ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కూడా ఇప్పించామని తెలిపారు. సుమారు 150 మంది పిల్లలు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిబుల్ ఐటీ, బిట్స్ పిలానీ, గవర్నమెంట్ కాలేజీల్లో మెడికల్‌లో చేరడం చాలా సంతోషమన్నారు.

అప్పుడు అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగరంలో ఊరేగింపు కూడా చేశారన్నారు. అలాంటి రెసిడెన్షియల్‌ని వైసీపీ ప్రభుత్వం తీసేయడం దారుణమన్నారు. దానిని మళ్లీ టేకప్ చేస్తానని ఎలక్షన్ చెప్పానని...సుదీర్ఘంగా ఆలోచిస్తున్నానని...కాలేజే కాదని...స్కూల్ నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఓ మోడల్ స్కూల్‌గా చేస్తామని చెప్పారు.

స్లమ్ ఏరియాల్లో నివసించే పేదలు, నిరుపేదలందరికి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎలాంటి విద్యను అందిస్తున్నారో... అంతకుమించి నిరుపేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే దీనిపై నేను, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలు చర్చించామన్నారు. ఈ అకడమిక్ ఇయర్ కాదని...వచ్చే ఏడాది నుంచి ప్రారంభించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం దేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.... ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులపై చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో తాగునీటి సమస్యపై పురపాలక శాఖ మంత్రితో చర్చించామని చెప్పారు. అదేవిధంగా అర్థాంతరంగా మున్సిపాలిటీలో ఆగిపోయిన భవనాల స్థితిగతులపై మాట్లాడామన్నారు.

మరోవారం రోజుల్లోపు సమగ్రంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని పురపాలకశాఖమంత్రి ఆదేశించారని ఆనం చెప్పారు. మున్సిపాలిటీకి ఏ విధంగా ఆదాయం వస్తుందనే అంశంపై చర్చించామన్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల అనుమతి పొందిన లేఅవుట్స్ ఎన్ని ఉన్నాయని, వాటిలో వచ్చే రెవెన్యూ ఏమైందని చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ బస్టాండ్‌లో ఉన్న పాతభవనాన్ని తొలగించి, కొత్త బస్టాండ్‌ను నిర్మించడం జరిగిందని, ఎవరు ఆదేశాలు మంజూరు చేశారు,

దానికి ఎలా నిధులు సమకూరాయని, అందుకు సంబంధించిన వివరాలను మంత్రి అడిగారని చెప్పారు. ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పై అడిగితే అధికారులు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని ఆనం తెలిపారు. మరోసారి క్షుణ్ణంగా మున్సిపల్ శాఖ అధికారులు, నాయకులతో మాట్లాడి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. నెల్లూరుపాలెం నుంచి ఆత్మకూరుకు వచ్చే నాలుగు లైన్ల రహదారి స్థితిగతులపై చర్చించామన్నారు.

ఆత్మకూరు మున్సిపాలిటీలో నుడా నుంచి కొంతమేర నిధులు ఇస్తామని, ఆ మేరకు ఎక్కడ తక్షణ అవసరం ఉందో ఆ నిధులు ఖర్చు చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశించారని ఆనం చెప్పారు. అలాగే సోమశిల ప్రాజెక్ట్ అప్రాన్ కొట్టుకుపోతే గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అతిత్వరలో ఇరిగేషన్ శాఖ మంత్రి, అధికారులతో చర్చించి సోమశిల ప్రాజెక్ట్ భద్రతపై మాట్లాడుతామని ఆనం చెప్పారు.

గడిచిన ఐదేళ్లుగా ఒక్కపైసా కూడా ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయకపోవడం బాధాకరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. జిల్లా వరప్రసాదిని అయిన సోమశిల ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయడం మంచిపద్ధతి కాదన్నారు. జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు

# సీబీఐకి అడ్డంగా దొరికిన గుంతకల్లు డీఆర్ఎం

- రూ.120 కోట్ల పనిలో కమీషన్ పేచీ

**(బహదూర్)**
గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తొలిసారిగా ఓ అత్యున్నత అధికారిని సీబీఐ అరెస్టు చేసింది. లంచం తీసుకొని అవినీతికి పాల్పడిన డీఆర్ఎంతోపాటు ఉన్నత అధికారులను అరెస్ట్ చేశారు. రైల్వే డివిజన్ చరిత్రలో ఒక డివిజనల్ రైల్వే మేనేజర్ లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోవటంతో రైల్వే ఉద్యోగులు ముక్కున వేలేసుకున్నారు.

వివరాల్లో వెళితే.. గుంతకల్లు రైల్వే డివిజన్ కార్యాలయంలో సీబీఐ సోదాలు మూడు రోజులుగా మాటు వేశారు. ఎట్టకేలకు కాంట్రాక్టర్ల నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా డీఎఫ్ఎం, ప్రదీప్ బాబు, ఓ ఎస్ బాలాజీ సహా సీనియర్ అసిస్టెంట్లు లతో సంబంధం ఉన్న డీఆర్ఎం వినీత్ సింగ్ లను అరెస్ట్ చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు వద్ద కాంట్రాక్టర్లు సత్యనారాయణ, రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ. 120 కోట్ల వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

ఈ కాంట్రాక్టు పర్సంటేజీలను అడగడంతో కాంట్రాక్టర్లకు అధికారులతో ఆరు నెలల కిందట గొడవ జరిగింది. ఆర్థిక విభాగంలో పని చేస్తున్న సీనియర్ డివిజన్ ఫైనాన్స్ మేనేజర్ (డీఎఫ్ఎం) ప్రదీప్‌బాబు సహా



మరికొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు గత మూడు రోజుల నుంచి గుంతకల్లులో మకాం వేశారు.

కదిరి ప్రాంతంలో రైల్వే పనులను కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లు ఇచ్చేందుకు ప్రదీప్‌బాబుతో పాటు కొందరు సిబ్బంది డబ్బును డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు ప్రణాళిక బద్ధంగా మూడు రోజులు కిందట మకాం వేశారు. ఈ దాడుల్లో మొదట ఓఎస్ బాలాజీకి రూ. 5 లక్షల నగదు సంచి ఇస్తుండగా సీబీఐ అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఫోన్ ట్యాపింగ్ తో సంభాషణ ఆధారంగా మిగిలిన డీఎఫ్ ఎం, డి ఆర్ఎం, ఓఎస్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కాంట్రాక్టర్ ను అరెస్ట్ చేశారు.

అదే విధంగా గుంతకల్లు రైల్వే డీఆర్ఎం వినీత్‌సింగ్ నివాసంలోనూ, ఆయన కార్యాలయంపై సీబీఐ అధికారులు దాడి చేశారు... ఆయన తో పాటు డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, రైల్వే ఉద్యోగులు రాజు, ప్రసాద్, బాలాజీల ఇంటిపై కూడా సిబిఐ అధికారులు గత మూడు రోజులుగా సోదాలు చేపట్టగా అవి నేటితో ముగిశాయి.. ఈ సోదాలలో భారీగా బంగారం, నగదు పట్టుబడింది.

దీంతో మొత్తం 8 మంది సిబ్బందిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం నిందితులను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్‌లో డిఇఎన్ కోఆర్డినేషన్ అక్కిరెడ్డిని అరెస్టు చేశారు. గతంలో ఇక్కడ ఈయన పనిచేసి బదిలీపై సికింద్రాబాద్ వెళ్లారు. ఈ కాంట్రాక్ట్ పనుల్లో ఈయన ప్రమేయం ఉందని నిర్ధారించిన సీబీఐ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 07, జులై 2024

# ఎవరికో పుట్టిన బిడ్డను ముద్దాడినట్లుంది

- కాంగ్రెస్ తీరుపై ఈటెల రాజేందర్ ఎద్దేవా

హైదరాబాద్, మహానాడు:



ఎవరికో పుట్టిన బిడ్డను ముద్దాడినట్లు ఉంది కాంగ్రెస్ పరిస్థితి అని ఈటెల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఒక పార్టీలో గెలు పొంది మరో పార్టీలో చేరడాన్ని ఆయన తప్పు పట్టారు. శని వారం జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేంద్ర పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 2:3 మెజారిటీ లేకుండా సింగిల్‌గా కండువాలు కప్పి చేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. సరైన మెజారిటీ లేకుండానే మేయర్, డిప్యూటీ మేయర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా పార్టీలో చేర్చుకోవడం వల్ల ఈరోజు కౌన్సిల్లో గందరగోళం నెలకొంది. మాకు ఎవరూ టచ్‌లో లేరు.. చేర్చు కునే ఆలోచన మాకు లేదు. జీహెచ్ఎంసీలో సమస్యలు పెరిగి పోయాయి. కౌన్సిల్ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో మరీ దారుణంగా తయారయ్యే అవకాశం ఉందని తెలిపారు.




## మొక్కు తీర్చుకున్న కార్యకర్తలు

కాకినాడ, మహానాడు :

సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా పంతం నానాజీ విజయం సాధించాలని పాత గైగోలుపాడు టీడీపీ కూటమి కార్యకర్తలు పాదయాత్ర చేస్తామని మొక్కుకున్నారు. మొక్కుకున్నట్టుగానే వారు గెలుపొందడంతో కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్రగా అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధికి బయల్దేరి మొక్కును తీర్చుకున్నారు.

## బస్తీ దవాఖానలో మంత్రి సీతక్క

హైదరాబాద్, మహానాడు :

కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ మంత్రి సీతక్క ప్రజాభవన్‌లోని బేగంపేట బస్తీ దవాఖానలో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ...



వర్షాకాలంలో ఆరోగ్య విషయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించి వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు, అలాగే ఆరోగ్యమే-మహాభాగ్యం ప్రజలు ఆరోగ్యంగా ఉంటే దేశం సౌభాగ్యంగా ఉంటుందన్నారు. ప్రజలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. హెల్త్ చెకప్ చేసిన బస్తీ దవాఖాన సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఇకపై నేరుగా విద్యార్థులకే కాస్మొటిక్స్

అమరావతి , మహానాడు:

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కాస్మొటిక్ వస్తువులను (పేస్ట్, బ్రష్, షాంపూ వగైరా) నేరుగా అందించాలని ప్రభుత్వం




నిర్ణయించింది. వీటికి అయ్యే మొత్తాన్ని గత ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానం తెచ్చినా సరిగా అమలు కాలేదు. దాదాపు రూ.10 కోట్ల బకాయిలున్నట్లు తేల్చింది. దీంతో ఇకపై వస్తువుల్ని విద్యార్థులకే నేరుగా ఇవ్వాలని నిర్ణయించింది. 548 పాఠశాలల్లో 1.25 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

## రాజ్ తరుణ్, లావణ్య కేసులో ట్విస్ట్

హైదరాబాద్, మహానాడు:


హీరో రాజ్ తరుణ్ తోపాటు మరికొందరిపై లావణ్య సంచలన ఆరోపణలు చేస్తూ నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే లావణ్య ఇచ్చిన ఫిర్యాదులో సమగ్ర వివరాలు లేవని పోలీసులు తెలిపారు. నాలుగు పేజీల ఫిర్యాదులో తేదీ, సమయం, ప్లేస్.. ఇలాంటి వివరాలేవీ అందులో పేర్కొనలేదు. అంతేకాకుండా లావణ్యకు ఫోన్ చేస్తే స్పందించలేదు. దీంతో పోలీసులు లావణ్యకు తను చేసిన ఫిర్యాదుపై ఆధారాలు ఇవ్వమని నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసుకు లావణ్య స్పందించలేదు. కాల్స్ చేసినా ఆన్సర్ చేయలేదు. దీంతో తప్పుడు ఫిర్యాదుగా పరిగణిస్తామని పోలీసులు తెలిపారు.



## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కేశవరావు

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ ప్రభుత్వ సలహా దారుగా కె. కేశవరావు ఈరోజు నియమితుల య్యారు. కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇటీవల కేకే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. అనంతరం ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో కెకె ను సలహాదారుగా రేవంత్ ప్రభుత్వం నియమించింది.





## మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే సౌమ్య

అమరావతి, మహానాడు :

2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయదుంధుభి మోగించిన తరుణంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం పల్లగిరిలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో తంగిరాల సౌమ్య బృందం 202 కొబ్బరి కాయలను కొట్టారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే తంరిగాల సౌమ్య అత్యధిక భారీ మెజారిటీ గెలిచిన సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నట్లు ప్రకటంచారు. కాగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పట్టణ పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ శుభ పరిణామం

- ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్

విజయవాడ, మహానాడు :

తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ శుభ పరిణామమని ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ అన్నారు. విజయవాడలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని అంశాలు నీటి సమస్యలపై స్నేహపూర్వకంగా చర్చలు జరగాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం అభినందనీయం. రెండు ప్రాంతాల మధ్య వైషమ్యాలు పెంచుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. కేసీఆర్ విద్వేష పూరితమైన వాతావరణాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు రాజకీయ లబ్ధి కోసం



ప్రయత్నించారు. గతంలో ముఖ్యమంత్రుల సహకారం లేక కేంద్రం ఏమీ చెయ్యలేక పోయింది. చట్ట ప్రకారం అన్ని పంపకాలు జరగాలి. చట్టాన్ని కాదని డిమాండ్లు పెడితే దానిపై చర్చ జరగాలి. లక్ష పదివేల కోట్ల అప్పుల్లో ఏపీ ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలింది. డిమాండ్లు పెట్టడంలో తప్పులేదు కానీ అత్యాశపరమైన డిమండ్లు కరెక్ట్ కాదు. అన్ని సమస్యలను ఇద్దరూ కలిసి పరిష్కరించుకోవాలి. అన్యాయం జరిగిన రాష్ట్రం ఏపి వైపే కేంద్రం ఉంది. పోలవరం, రైల్వే జోన్ కు కేంద్ర సహకారం ఉంటుందని ఆయన అన్నారు.

## తిరుపతికి తెదేపా కార్యకర్తల పాదయాత్ర

వినుకొండ, మహానాడు:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, వినుకొండ నియోజకవర్గం నుంచి జీవీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వేల్పూరు గ్రామం నుండి తిరుమల దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారు. జెడ్పిటీసీ పారా హైమావతి ఆధ్వర్యంలో




పాదయాత్రను ప్రారంభించారు. వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు వారిని అభినందించారు. కార్యక్రమంలో మండల నాయకులు, వేల్పూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## నిమ్స్ హాస్పటల్ ప్రొఫెసర్ ఆత్మహత్య

హైదరాబాద్,మహానాడు:

నిమ్స్ ఆస్పత్రి ప్రొఫెసర్ డాక్టర్ ప్రాచీకర్, ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్‌లోని బేగంపేటలోని తన నివాసంలో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆమె ఆత్మహత్య కు పాల్పడ్డారు. ప్రాచీకర్ నిమ్స్ ఆస్పత్రిలో అనస్తీషియా డిపార్ట్‌మెంట్‌లో అడిషినల్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.







## సినీ పరిశ్రమలో విషాదం

- ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ స్వప్నవర్మ ఆత్మహత్య

హైదరాబాద్, మహానాడు :

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న ఓ యువ కెరటం సరైన అవకాశాలు లేక నేల రాలింది. వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్న స్వప్నవర్మ (33) ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాదులోని మాదాపూర్ కావూరి హిల్స్‌లో తాను ఉంటున్న ఫ్లాట్‌లో రెండురోజుల క్రితం ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్వప్న వర్మది రాజమండ్రి. మూడేళ్ళ క్రితం సినీ పరిశ్రమలో తన కలను సాకారం చేసుకునేందుకు హైదరాబాద్ వచ్చింది. గత ఆరు నెలలుగా ఏ ప్రాజెక్టు లేకుండా కాళీగా ఉండటంతో ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె ఉంటున్న గది నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### వాట్సప్‌లోనూ వినియోగదారుల

## కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు

హైదరాబాద్, మహానాడు:

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందుకోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను





తీసుకొచ్చింది.

వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు.

ప్రతి రోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా, అందులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ https:/consumerhelpline.gov.in/ వెబ్‌సైట్‌లో 'ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్' పేరుతో పొందుపరుస్తోంది.



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో
డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి
నివాళులర్పించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి
చంద్రబాబు నాయుడుకు కాళోజీ నారాయణరావు రాసిన "నా గొడవ"
పుస్తకాన్ని బహుకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

9
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 07, జులై 2024

# వర్ల కుమార్ రాజా గెలుపుతో పామర్రుకు మహర్దశ

- తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



పామర్రు,మహానాడు:
యువకుడు ఉత్సాహవంతులైన కుమార్ రాజా పామర్రు శాసన సభ్యుడుగా ఎన్నికవడంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవబోతుందని అన్నారు, నియోజకవర్గం ఏర్పడిన తర్వాత, ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గెలవలేదని కార్యకర్తల కృషి కుమార్ రాజా కష్టంతో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ గెలుచిందన్నారు. పామర్రు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని, కుమార్ రాజా రోడ్లపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రుల భేటీలో ప్రస్తావించవలసిన అంశాలపై చర్చిస్తున్న ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సహచర మంత్రి పయ్యావుల కేశవులు, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ఉన్నతాధికారులు

## జిల్లా నూతన కలెక్టర్‌గా లోతేటి శివశంకర్



కడప, మహానాడు :
వైయస్సార్ కడప జిల్లా నూతన కలెక్టర్‌గా లోతేటి శివశంకర్ శనివారం బాధ్యతల స్వీకరించారు. జిల్లా అధికారిక సమాచారం మేరకు శనివారం ఉదయం 10.45 గంటలకు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో లోతేటి శివశంకర్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలను చేపట్టారు.

## డీజీపీని కలిసిన తాడికొండ ఎమ్మెల్యే



మంగళగిరి, మహానాడు:
మంగళగిరి డీజీపీ కార్యాలయంలో డీజీపీ ద్వారకా తిరుమలరావును తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## క్రీడల్ని ప్రోత్సహిద్దాం

- ప్రజారోగ్యానికి క్రీడలు ఎంతో కీలకం
- కోడెల శివప్రసాదరావు స్టేడియాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట, మహానాడు :
ప్రజారోగ్య సంరక్షణకు కీలకంగా ఉన్న క్రీడా కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నరసరావు పేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు అన్నారు.ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని,శారీరకంగా, మానసికంగా ఉత్తేజంగా ఉంచేవి క్రీడలు మాత్రమేనన్నారు.

క్రీడాకారులకు అవసరమైన సదుపాయాల కల్పనలో ఉదాసీనంగా వ్యవహరించొద్దన్నారు. అధికారులు ఈ విషయంలో నిత్యమూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంతోపాటుగా ప్రజల అవసరాలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని ఎమ్మెల్యే డా.చదలవాడ అన్నారు.

## అక్రమ సంబంధం.. వ్యక్తి దారుణ హత్య!

- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

మాచర్ల, మహానాడు:
అక్రమ సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో చోటు చేసుకుంది. హత్యకు సంబంధించిన వివరాలను గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు... శిరిగిరిపాడు మిట్టమీద పల్లె గ్రామానికి చెందిన పులి చిన్న వెంకటరెడ్డి, జింకల పోలిరెడ్డిలు ఇద్దరూ స్నేహితులు. ఈ నేపథ్యంలో జింకల పోలిరెడ్డితో సహజీవనం చేస్తున్న పద్మ అనే మహిళతో చిన్న వెంకటరెడ్డి సహజీవనం చేస్తున్నాడు. పులి చిన్న వెంకటరెడ్డి పద్మతో సన్నిహితంగా మెలగటం ప్రత్యక్షంగా చూసి






జింకల పోలిరెడ్డి వారిద్దరిని మందలించాడు. ఆ తర్వాత పద్మను వదిలించుకొని, దాచేపల్లికి చెందిన లక్ష్మి అనే మరొక మహిళ తో జింకల పోలిరెడ్డి సహజీవనం మొదలుపెట్టాడు. అయితే ఈ నెల నాలుగో తేదీన మిట్టమీదపల్లె శివారులో పులి చిన్న వెంకటరెడ్డి, జింకల పోలిరెడ్డి ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. మద్యం మత్తులోకి జారుకున్న పులి చిన్నవెంకటరెడ్డిని జింకల పోలిరెడ్డి తన వద్ద ఉన్న గొడ్డలితో మెడపై విచక్షణ రహితంగా నాలుగుసార్లు వేటు వేయడంతో చిన్నవెంకటరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితుడు జింకల పోలిరెడ్డి పరారీ లో ఉన్నాడు. మాచర్ల రూరల్ సీఐ సురేష్, వెల్దుర్తి ఎస్ఐ సత్యనారాయణ గాలింపు చర్యలు చేపట్టి నిందితుడు జింకల పోలిరెడ్డిని శిరిగిరిపాడు చెక్ పోస్ట్ వద్ద శనివారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.హత్యకు ఉపయోగించిన గొడ్డలిని, నిందితుడు జింకల పోలిరెడ్డిని కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. హత్యకు ప్రధాన కారణం అక్రమ సంబంధం నేపథ్యంలోనే జరిగిందని డీఎస్పీ తెలిపారు.

# భారతీయుల గుండెల్లో ముఖర్జీది చిరస్థాయి

- ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

విజయవాడ, మహానాడు :
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి సత్యకుమార్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జాతి నిర్మాణం కోసం దేశ వైభవం కోసం చాలా కృషి చేశారన్నారు. కోట్ల మంది భారతీయుల గుండెల్లో ముఖర్జీ చిరస్థాయిగా నిలిచారన్నారు. అతి చిన్న వయస్సు లోనే శాసన సభ్యులుగా ఎన్నికైన నెహ్రూ ప్రభుత్వంలో మంత్రి వర్గం లో పని చేశారన్నారు. అనేక కర్మాగారాలను ప్రారంభించారు. నెహ్రూ లియాఖత్ ఒప్పందానికి వ్యతి




రేకంగా నెహ్రూ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ సంఘంలో చేరి దేశం అంతటా ఒకటే కులం ఒకటే మతం సిద్ధాంతంతో పని చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ... డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆనాడు భారతదేశంలో జమ్మూ అంతర్భాగంగా ఉండాలని ఉద్యమ రూపంలో తీసుకెళ్లిన వ్యక్తి అన్నారు. ఆనాడు ఆయన ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా బీజేపీ ప్రభుత్వం జమ్మూని దేశంలో అంతర్భాగం చేయడం శుభదాయకమన్నారు. కాశ్మీర్‌కి వెళ్లడానికి వీసా తీసుకోవాలని ఆంక్షలు విధించిన సమయంలో.. ఆర్టికల్ 370 రద్దు చేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలని బీజేపీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లారన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.

# రజనీ నా భూమి కబ్జా చేశారు

- పొలం కబ్జాలో మాజీ మంత్రిపై ఫిర్యాదు
- చంపుతానని బెదిరించారని బాధితుడి ఆవేదన

చిలకలూరిపేట, మహానాడు :
మాజీ మంత్రి రజని నా పొలాన్ని కబ్జా చేశారు. నా పొలం నాకు ఇప్పించండి అంటూ బాధితుడు శ్రీరామ్ వెంకటేశ్వరరావు చిలకలూరిపేట రూరల్ సీఐకి పిర్యాదు చేశారు. చిలకలూరిపేట పరిధిలోని పసుమర్తి గ్రామానికి చెందిన శ్రీరామ్ వెంకటేశ్వరరావుకు చెందిన ఎకరం పొలాన్ని మాజీ మంత్రి రజని, వారి అనుచరులతో తన పొలం కబ్జా చేశారని, తన పొలం తనకు ఇప్పించాలని బాధితుడు చిలకలూరిపేట రూరల్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం తన తండ్రి 1987వ సంవత్సరంలో పసుమర్తి గ్రామ శివారులో ఒక ఎకరం పొలం కొన్నారని, అప్పటి నుండి ఆ పొలం తమ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. ఆ పొలం అప్పటి నుంచి నేటి వరకు యూనియన్ బ్యాంకులో తనఖా లో ఉందని వివరించారు. అయితే మాజీ మంత్రి విడదల రజని మద్ది నగర్ లో ఒక కంపెనీ కొనుగోలు చేసిందని, ఆ కంపెనీ ముందు 34 కుటుంబాలు ఉన్నాయని వారు ఖాళీ చేయకపోవడంతో తన పొలంలో ఒక్కొక్కరికి సెంటుంపాతిక (1.25సెంటు) చొప్పున తప్పుడు రిజిస్ట్రేషన్లను చేసిందని అన్నారు. దీని తాలూకు తనకు ఎటువంటి డబ్బులు చెల్లించలేదని తెలిపారు. అంతే కాక ఈ విషయం బయటకు చెబితే చంపుతామని బెదిరించినట్లు ఆవేదన వ్యక్తం తెలిపారు. తన పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేయకుండా తాను హైకోర్టు నుండి స్టే కూడా తెచ్చుకున్నానని తెలిపారు. అయితే తమ గ్రామంలో రైతుల వద్ద




లంచంగా తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వటంతో తాను కూడా స్థానిక MLA పుల్లారావు, ఎంపీ కృష్ణ దేవరాయలును కలువగా వారు చిలకలూరిపేట రూరల్ సీఐని కలవమని చెప్పటంతో నేడు ఫిర్యాదు చేశానన్నారు. సీఐ తనకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా...

- మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ హామీ
- కన్నాను పరామర్శించిన గుంటూరు జర్నలిస్టులు

గుంటూరు, మహానాడు :
చౌడవరం జర్నలిస్టుల కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ హామీనిచ్చారు. ఇటీవల చేతికి ఆపరేషన్ చేయించుకున్న కన్నా లక్ష్మీనారాయణను శనివారం గుంటూరు జర్నలిస్టులు పరామర్శించారు. కన్నావారి తోటలోని ఆయన నివాసానికి చౌడవరం జర్నలిస్టుల కాలనీ సభ్యులు (గుంటూరు జర్నలిస్టులు) కన్నా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు పొగర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ నాయకులైన కన్నా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. గుంటూరులోని దాదాపు 150 మందికి పైగా జర్నలిస్టులకు మాజీ మంత్రి కన్నా చొరవతోనే ఇంటి స్థలాల పంపిణీ జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించడంలో కన్నా ముందంజలో ఉంటారనేది ఒక బ్రాండ్ ఏర్పడిందన్నారు. కాలనీ కార్యదర్శి ఎం.మురళీమోహన్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మూడు జర్నలిస్టుల కాలనీలు ఏర్పడటానికి కన్నా కృషి మరువలేనిదన్నారు.

రాజకీయాలలో నాయకులు అనేకమంది వచ్చిపోయినా, కన్నా నాయకత్వం మాత్రం జర్నలిస్టులకు అండగా



ఉందన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... చాలా సంవత్సరాల తర్వాత గుంటూరు జర్నలిస్టులను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతకాలపు జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకుంటూ.. గుంటూరు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీ చేయడానికి చేసిన కృషిని వివరించారు. చౌడవరం జర్నలిస్టుల కాలనీ అభివృద్ధికి తాను అన్ని విధాలా సాయం చేస్తానన్నారు. త్వరలోనే కాలనీని సందర్శిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మైలవరం శ్రీనివాసరావు, శిరసనగండ్ల శర్మ, కార్తీక్ రెడ్డి, రాజారావు, రంగారావు, రామకోటేశ్వరరావు, భాషా, సైదావలి, ఫోటో జర్నలిస్టులు రాజేంద్రప్రసాద్, రమణ, సుబ్రహ్మణ్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు హరించే విద్యుత్తు లైను మార్పు..

- ప్రజల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే జీవి
- 30 కేవీ లైన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

వినుకొండ, మహానాడు :
విష్ణు కుండీ నగర్, రెడ్డి నగర్ ఇళ్లను ఆనుకొని వెళ్లిన 30 కె.వి విద్యుత్తు లైను పునరుద్ధరణ పనులకు వినకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ముగ్గురు ప్రాణాలను బలిగొన్న విద్యుత్ లైన్ సమాచారం తెలుసుకున్న వెంటనే లైన్ పనులు ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఇళ్లకు దగ్గరగా హై టెన్షన్ లైన్ వెళ్లిందని, ఈ లైన్ మార్చాలని గత ప్రభుత్వ పాలకుల వద్దకు వెళ్లి ప్రజలు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజలకు ప్రాణాపాయంగా ఉన్న హై టెన్షన్ లైన్ ను మార్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి సమస్యను తన దృష్టికి తీసుకురాగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెంటనే అంచనాలు తయారు చేసి 30 కె.వి లైన్‌ను మార్చేందుకు పనులు ప్రారంభించామన్నారు.



పట్టణంలో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు సూచించామన్నారు. పట్టణంలోలో వోల్టేజ్ సమస్య పరిష్కారిస్తామన్నారు. ముట్లకుంట, రైలుపేటలో లో వోల్టేజీ సమస్య ఉందని వెంటనే ట్రాన్స్ఫార్మర్ బిగించి సమస్య పరిష్కరించాలని ఏడీఈకి ఆదేశించామన్నారు. కోటి రూపాయలు అంచనాలతో పట్టణంలోని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించబోతున్నట్లు వివరించారు. ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు ఎక్కడ ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పత్తి పూర్ణచంద్రరావు, మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంత రావు, టీడీపీ నాయకులు మిలటరీ వెంకట్రావు, కంకణాల వెంకటేశ్వర్లు, నరసింహారావు, రామనేని శ్రీనివాసరావు, ద్రోణాదుల అప్పారావు, గంగినేని రాఘవ, రెడ్డి నగర్, విష్ణు కుండి నగర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 07, జులై 2024

## 'డార్లింగ్' కంప్లీట్ ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్

**- ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి**



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ముందుగా మీకు కంగ్రాట్స్. హను-మాన్ తో పెద్ద సక్సెస్‌ని అందుకున్నారు. నిర్మాతగా జర్నీ ఎలా వుంది?**

థాంక్ యూ. హనుమాన్ పీపుల్ సక్సెస్. మేము ఫలితం ఆశించకుండా మా ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు గొప్ప విజయాన్ని ఇచ్చారు. ఈ రోజుకి కూడా చాలా మంది 'సన్డేస్ వస్తే మా పిల్లలు హనుమాన్ తప్పకుండా చూస్తారు' అని చెబుతుంటారు. ఇది దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాం.

**హనుమాన్ తర్వాత డార్లింగ్ లాంటి స్క్రిప్ట్ చేయడం ఎలా అనిపించింది?**

ఇది హనుమాన్ రిలీజ్‌కి ముందే షూట్ కూడా స్టార్ట్ అయిపోయింది. ఈ సబ్జెక్ట్‌కి డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముందు కనెక్ట్ అయ్యారు. వాళ్ళది లవ్ మ్యారేజ్, మాది లవ్ మ్యారేజ్. మ్యారేజ్ అయి పద్నాలుగేళ్ళ తర్వాత లైఫ్ చాలా రొటీన్ అయి పోతుంది. సినిమాకి వెళ్ళడం కూడా ఒక పనిగా చూస్తాం. మొదట్లో ఎలా వున్నాం.. పిల్లలు వచ్చాక జీవితంలో బిజీ అయి పోయిన తర్వాత ఎలా ఉంటున్నాం.. ఈ పాయింట్ డైరెక్టర్ అశ్విన్ చెప్పినప్పుడు చాలా కనెక్ట్ అయ్యాం. కంటెంట్ విన్న వెంటనే ఓకే అన్నాం. ఈ జనరేష్ కి అర్ధమేయ్యేలాగ హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్ తో ఫ్యామిలీ, యూత్ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా తీర్చిదిద్దాం. 'డార్లింగ్' అందరికీ కనెక్ట్ అయ్యే ఎంటర్ టైనర్.

**ఈ కథకు ప్రియదర్శి, నభా నటేష్ తీసుకోవడానికి కారణం?**

హీరోకి చాలా ఇన్నోసెంట్, సింపుల్ బ్యాక్ గ్రౌండ్ వుండాలి. హీరోయిన్ హైఫై, సోషల్ లైఫ్ యాక్టివ్ గా వుండాలి. హీరో హీరోయిన్ కి ఈక్వెల్ ఇంపార్టెన్స్ వుండే క్యారెక్టర్స్. ఈ పాత్రలకు ప్రియదర్శి, నభా పెర్ఫెక్ట్ యాప్ట్ ని భావించాం. ఈ పాత్రలలో లీనమావ్వడానికి రిహార్శల్స్ కూడా చేశారు. చాలా హార్డ్ వర్క్ చేశారు.

**డార్లింగ్ చాలా క్యాచి టైటిల్ కదా?**

మొదట వైదిస్ కొలవరి అనే టైటిల్ అనుకున్నాం. అయితే హనుమాన్ సక్సెస్ తర్వాత మాకు టైటిల్ ప్రాముఖ్యత తెలిసింది. వైదిస్ కొలవరి అంటే కేవలం యూత్ కే అర్ధమౌతుంది. తర్వాత కొన్ని టైటిల్స్ అనుకున్నాం. చివరికి డార్లింగ్‌కి ఫిక్స్ అయ్యాం. అయితే డార్లింగ్ పేరుతో ఇప్పటికే సినిమా వుంది. అప్పుడు వై దిస్ కొలవరిని ట్యాగ్ లైన్‌గా పెట్టాం. ఎమోషన్, ఎంటర్ టైన్మెంట్ బ్లెండ్ అయిన మూవీ ఇది. ఇది కంప్లీట్ ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్.

**డార్లింగ్ సబ్జెక్ట్‌కి యూనివర్సల్ అప్పీల్ వుంది. హనుమాన్ నిర్మాతలుగా మీరు పాన్ ఇండియా పరిచయం అయ్యారు. ఈ సినిమాని కేవలం తెలుగుకే పరిమితం చేయడానికి కారణం ?**

మొదట తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులకు నచ్చి ఆదరిస్తే.. ఇంకా పెద్ద కాస్ట్‌తో రీమేక్ చేయాలనే ఆలోచన వుంది.




## టుక్ టుక్ నుంచి తొలి లిరికల్ సాంగ్

హర్షరోహన్, కార్తీకేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా నటిస్తున్న ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ టుక్ టుక్. చిత్రవాహిని మరియు ఆర్ వై జి బ్యానర్‌ల పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్.సి. కృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రచార చిత్రాలు అందర్ని ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి లిరిలక్‌సాంగ్‌గా వరల్డ్‌టూర్ నజభజ జజర కథలోన్నో వినరా... మనకథ విననిది రా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. సంతు ఓంకార్ సంగీతాన్ని అందించిన ఆలపించిన ఈ పాటకు దర్శకుడు సుప్రీత్ సాహిత్యం అందించారు. యూత్‌ఫుల్ ట్రెండీగా సాంగ్‌గా ఈ చిత్రం గీతం అందర్ని ఆకట్టుకునే విధంగా వుంది. ట్యూన్ అండ్ లిరిక్స్ క్యాచీగా వున్నాయి. దర్శకుడు మాట్లాడుతూ

"టుక్ టుక్ష ఇదొక ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా చిత్రం వుంటుంది. సినిమాలో వుండే ఓ సరికొత్త ఫాంటసీ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే విధంగా వుంటుంది. ఆ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో పాటు చిత్రంలోని ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేసే విధంగా వుంటుంది. కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం ఇది.

ముఖ్యంగా యూత్‌కు నచ్చే అన్నిఅంశాలు ఈచిత్రంలో వున్నాయి అన్నారు."టుక్ టుక్" ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్‌గా ఎక్స్పీరియన్‌గా అన్ని వర్గాల ఆడియన్స్‌ను మెప్పిస్తుందనే నమ్మకం వుంది అన్నారు.



## యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్

యష్‌రాజ్‌ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఫస్ట్ ఫీమేల్ లీడ్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆలియాభట్ అరుదైన ఘనత దక్కించుకున్నారు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో రెయిజింగ్ స్టార్, యష్‌రాజ్ ఫిల్మ్స్ హెూమ్ గ్రోన్ టాలెంట్ శార్వరి ఈ చిత్రంలో మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. వారిద్దరూ స్పై యూనివర్స్‌లో సూపర్ ఏజెంట్స్ గా కనిపించనున్నారు. ఈ స్పెషల్ ప్రాజెక్టులో వాళ్లిద్దరినీ ఆల్ఫాగర్ల్స్ గా పరిచయం చేయనున్నారు ఆదిత్య చోప్రా.

యష్‌రాజ్‌ఫిల్మ్స్ సంస్థలో ఆలియా, శార్వరి నటిస్తున్న సినిమాకు 'ఆల్ఫా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఆల్ఫా అనే టైటిల్‌కి మగవారు మాత్రమే కాదు, మహిళలూ అర్హులే అని సమాజానికి గట్టిగా చాటి చెప్పాలనే ధ్యేయంతో ఈ టైటిల్‌ని ఖరారు చేశారు ఆదిత్య చోప్రా. టైటిల్ రివీల్ వీడియాలో ఆలియా చెప్పిన డైలాగ్‌కి అద్భుతమైన స్పందన వస్తోంది. "గ్రీక్ ఆల్ఫబెట్‌లో మొదటి అక్షరం, మన ప్రోగ్రామ్ మోటో, అన్నిటికన్నా ముందు, అన్నిటికన్నా వేగం, అన్నిటికన్నా స్థైర్యం... నిశితంగా గమనించండి... ప్రతి నగరం ఒక అడవే. ప్రతి అడవినీ ఏలేది.. అల్ఫా!" అంటూ ఆలియా చెప్పిన డైలాగ్ ఇన్స్టంట్‌గా వైరల్ అవుతోంది.

## అందాల 'ఓ భామ'కి పుట్టిన రోజు శుభాకాంక్షలు

జో సినిమాతో పరిచయమై యువత హృదయాలు దోచుకున్న మాళవిక మనోజ్. ఇప్పుడు సుహాస్ సరసన ప్రేమకథా చిత్రం అయిన 'ఓ భామ అయ్యో రామ'లో నటిస్తుంది. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే మొదలైంది. విఆర్ట్స్అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడుగా చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తున్న మాళవిక మనోజ్ పుట్టినరోజు కావడంతో తనకి విషెస్ చెప్తూ, చిత్ర యూనిట్ ఒక పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఒక కొలనులో పింక్ కలర్ పడవ మీద తామర పువ్వుల మధ్యలో హీరోయిన్ మాళవిక మనోజ్ క్యూట్ గా నుంచున్న ఫోస్ ని రిలీజ్ చేశారు. మరో సారి ఈ అందాల భామ యువత హృదయాలను దోచుకోవడానికి తెలుగులో 'ఓ భామ అయ్యో రామ'తో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## టైమ్స్ స్క్వేర్ మీద 'బంగారు బొమ్మ' సందడి

టాలెంట్‌ను ప్రదర్శించేందుకు ప్రస్తుతం ఎన్నో మార్గాలు, సాధనాలున్నాయి. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు. యంగ్



యాక్టర్స్, మ్యూజిషియన్స్, ఆర్ట్ మీద ఫ్యాషన్ ఉన్న వాళ్లంతా కూడా రకరకాల మాధ్యమాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ప్రస్తుతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కు ఎక్కువగా క్రేజ్ ఉంటోంది. స్టార్ హీరో, హీరోయిన్లు సైతం ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌పై దృష్టి పెడుతున్నారు. తెలుగులో ఇండిపెండెంట్ ఆల్బమ్స్ తక్కువగా వస్తుంటాయి. ఎం.సి.హరి, ప్రొజాక్‌లు నటించిన బంగారు బొమ్మ అనే ఇండిపెండెంట్ ఆల్బమ్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ పాటను ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ విడుదల చేశారు. ఈ పాటను ఎం.సి.హరి, ప్రొజాక్‌లు రాయడమే కాకుండా స్వయంగా ఆలపించారు. వేదం వంశీ ఈ పాటను కంపోజ్ చేశారు. ఈ క్రేజీ ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రణీత్ నెకురి నిర్మించారు. ఈ ఆల్బమ్‌లోని విజువల్స్, కాన్సెప్ట్ అన్నీ కూడా బాగున్నాయి. ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం చంద్రబోస్ మాట్లాడుతూ.. 'బంగారు బొమ్మ అనే ఇండిపెండెంట్ ఆల్బమ్‌ను ఎం.సి.హరి, ప్రొజాక్‌లు రాయడమే కాకుండా స్వయంగా ఆలపించారు. వేదం వంశీ బాణీ కట్టారు. ప్రస్తుతం ఇలాంటి ఇండిపెండెంట్ ఆల్బమ్స్‌కి ఎక్కువగా క్రేజ్ ఏర్పడింది అని అన్నారు.

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్ పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ సాంగ్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ ప్రేమించానే పిల్లా సాంగ్ ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి బీట్స్ తో లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఎట్రాక్షన్ ని తీసుకొచ్చాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

మల్లికార్జున్ ఎన్ డీవోపీ గా, అవినాష్ గుర్లింక ఎడిటర్ గా పని చేస్తున్నారు.

రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని సమకూరుస్తున్నారు. బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. రాజేష్ రామ్ బాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144